www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 26 జనవరి 2023
5
తిరుపతి

తిరుమల చేరుకున్న నారా లోకేష్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఈనెల 27న శుక్రవారం కుప్పం నుంచి 'యువగళం' పాదయాత్ర ప్రారంభించనున్న నేపథ్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో తల్లిదండ్రులు నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి ఆశీస్సులు తీసుకున్న నారా లోకేష్ బుధవారం కడప జిల్లాలో పర్యటించారు. అనంతరం రోడ్డు మార్గంలో తిరుమల చేరుకుని రాత్రి కొండపై బస చేశారు. గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకుని 'యువగళం' విజయవంతం చేయాలని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

'యువగళం' పాదయాత్రకు వెళుతున్న భర్తకు తిలకం దిద్దుతూ...

ప్రైవేట్ ఉపాధ్యాయులకూ ఈపీఎఫ్ కల్పించాలి : మీగడ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రయివేటు విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఈపీఎఫ్, ఈహెచ్ఎస్ సౌకర్యం కల్పించాలని తూర్పు రాయలసీమ పీడీఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనమండలిలో పీడీఎఫ్ ఎమ్మెల్సీలు కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసమే కాకుండా ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మెరుగైన సేవలు ప్రభుత్వం నుండి అందేలా పనిచేసేందుకు అంకితభావంతో పని చేసేవారని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన శ్రీకాళహస్తిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు పట్టభద్రులను, ఉపాధ్యాయులను కలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు ధీటుగా ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు.70 శాతానికి పైగా ఉన్నత విద్యా సంస్థలలో అధ్యాపకులు పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ఉన్నత చదువులు చదివిన వీరికి అన్ స్కిల్డ్ లేబర్ కు ఉన్న కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని వాపోయారు. తాను ఎమ్మెల్సీగా గెలుపొందితే వారి సమస్యలు పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తానని తెలియజేశారు. ఎవరైనా కారణాలతో చనిపోతే ఆ కుటుంబానికి రూ.7.5 లక్షలు ఇన్సూరెన్స్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం, మేనేజ్మెంట్ ఇద్దరి సహకారంతో రూ.వెయ్యి కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి అత్యవసర సమయాల్లో వీరిని ఆదుకోవాలన్నారు. అనంతరం శ్రీకాళహస్తి రూరల్ మండలంలో పల్లం, పంగూరు, ఏర్పేడు మండలంలోని వ్యాసాశ్రమం, బండారుపల్లి, మునగల పాల్యం, పాపానాయుడుపేట, పెద్ద అంజిమేడు ప్రాంతాల్లో పర్యటించి ఉపాధ్యాయులను, పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. యుటీఎఫ్ నాయకులు సూర్య ప్రకాష్, జి.శ్రీనివాసులు, శివకుమార్, హేమాంబరధరరావు, దామోదరం శెట్టి, సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, షరీఫ్, గంధం మణి, పెనగడం గురవయ్య, గురవారెడ్డి, నాథముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బర్డ్'లో తక్కువ ఖర్చుతో రక్త పరీక్షలు : టిటిడి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి బర్డ్ ఆస్పత్రిలో తక్కువ ఖర్చుతో రోగులకు రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు టిటిడి ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. బర్డ్‌లో అత్యాధునిక నూతన కేంద్రీయ రక్త పరీక్ష కేంద్రాన్ని బుధవారం ఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ బర్డ్, శ్రీ పద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రికి వచ్చే రోగులకు రక్త పరీక్షలు నిర్వహించేందుకు రూ. 80 లక్షలతో టీటీడీ అత్యాధునిక నూతన కేంద్రీయ రక్త పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. ఇందులో హేమటాలజీ, సేరాలజి , కోయా గూలేషన్, బయో కెమిస్ట్రీ వంటి రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్విమ్స్, రుయా, బయట ఆసుపత్రుల నుండి వచ్చే రోగులకు కూడా తక్కువ ఖర్చుతో రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పెథలాజికల్, మైక్రో బయోలాజికల్ టెస్టులు కూడా చేయడానికి అవసరమైన అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. బర్డ్ ఆసుపత్రిలో ప్రతిరోజు 400 ఓపి, 20 సర్జరీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు 5 ట్రామా (ప్రమాదాలకు గురైన వారు) కేసులు, ప్రతినెల కోలియోసిస్ (గూని ఆపరేషన్లు) 5, సెరిబ్రల్ పాలసీ, పోలియో వికలాంగులకు 200 నుండి 250 ఆపరేషన్లు చేస్తున్నట్లు చెప్పారు. బర్డ్ లో అత్యాధునిక పరికరాలతో కూడిన బ్లడ్ బ్యాంక్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామన్నారు. ఇందులో అత్యధికంగా ప్రతిరోజు 40 నుండి 45 యూనిట్ల బ్లడ్ స్విమ్స్, రుయా, మెటర్నిటీ, బయట ఆసుపత్రులకు అందిస్తున్నట్లు వివరించారు. జెఈవో సదా భార్గవి, బర్డ్ ఆసుపత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్ప రెడ్డి, పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, ఇఇ కష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఓటరుగా గర్వపడాలి : కలెక్టర్

ప్రజాశక్తి - క్యాంపస్, యంత్రాంగం

ఓటుతోనే దేశ భవిష్యత్తు నిర్ణయించ బడుతుందని, ప్రజలు మెచ్చిన మంచి ప్రభుత్వం ఏర్పడాలంటే ప్రతి పౌరుడూ ఓటు హక్కు వినియోగించుకోవాలనికలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ ఆడిటోరియంలో 13 వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడూ ఓటర్‌గా నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకత తప్పక ఉందని, దేశ భవిష్యత్తు యువత పై, వారు వినియోగించుకునే ఓటు హక్కు పై ఆధారపడి ఉందని అన్నారు. డిఆర్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో కెల్లా అత్యున్నత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చే రచించబడినదని అందులో ప్రజాస్వామ్యంకు అత్యంత ప్రాముఖ్యత కలదని, ఆర్టికల్ 324 ప్రకారం స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం ఏర్పాటు మన దేశంలో ఎంతో గొప్ప వ్యవస్థని అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా 90 సంవత్సరాల పైన ఉండి ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న కొందరికి, అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన ఈ ఆర్ ఓ లు సత్యవేడు శ్రీనివాస రావు, చంద్రగిరి కనక నరస రెడ్డి, సూళ్లూరుపేట గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, ఏ ఈ ఆర్ ఓ లు చంద్రగిరి శిరీష, శ్రీకాళహస్తి షేక్ జరీనాలకు సన్మానం చేసి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం అందరితో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ తహసిల్దార్ వెంకటరమణ, పవన్, ఆర్ ఐ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి : ఇఎస్ఐ

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ నిర్భయంగా వినియోగించుకోవాలని ఈఎస్ఐ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సూచించారు. ఓటరు దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి ఒక్క ఓటరూ పాల్గొని, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గక, అవినీతికి తావులేకుండా ఎన్నికల్లో పాలుపంచుకొని ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్. ఎం. ఓ. డాక్టర్ ఏ. వి. ఎస్. ప్రసాద్ పాల్గొన్నారు.

పిచ్చాటూరు జడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం తహశీల్దార్ మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగింది. ఎంఇఒ హేమమాలిని, ప్రధానోపాధ్యాయులు యుగంధర్ పాల్గొన్నారు. బిఎన్ కండ్రిగలో ఓటుకు నోటు అలవాటు మానుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎంపిడిఒ త్రివిక్రమరావు పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. ఎంఇఒ రవీంద్రనాథ్, హెచ్‌ఎం ఎల్. విజయకుమారి, ఎస్ఐ మంజునాథ పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్లను సత్కరించారు. యర్రావారిపాలెంలో తహశీల్దార్ దస్తగిరి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐ జానకిరామ్ పాల్గొన్నారు. ఓజిలి తహశీల్దార్ డి.లాజరస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ రజనీకాంత్, డిప్యూటీ తహశీల్దార్ పవన్‌కుమార్, ఎఇలు శ్రీనివాసులు, శివప్రతాప్, ఎంఇఒ శైలజ పాల్గొన్నారు. కోట మండడల కేంద్రంలో తహశీల్దార్ పద్మావతిని రెవెన్యూ సిబ్బంది పూలమాలతో సత్కరించారు. డిటి మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ 2011 నుంచి సీనియర్ ఓటర్లను గుర్తించడం మంచి పరిణామమన్నారు. దొరవారిసత్రం ఎకొల్లు జిల్లా పరిషత్ ఉనన్నత పాఠశాలలో తహశీల్దార్ గోపిరెడ్డి,ఎంపిడిఒ సింగయ్యలు సీనియర్ సిటిజన్లను సత్కరించారు. తొట్టంబేడు బాలికల కళావాల నుంచి ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ సుధాకర్, విద్యాశాఖాధికారి భారతి, తహశీల్దార్ సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. గూడూరు గడియారం స్తంభం వద్ద మానవహారం చేపట్టారు. తహశీల్దార్ లీలారాణి, విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. బాలాయపల్లిలో తహశీల్దార్ అజ్మీతుల్లాఖాన్, ఎంపిడిఒ వినీల్‌కుమార్ ఆధ్వర్యంలో సీనియర్లను సత్కరించారు.



బ్యాంకు ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజులే పని దినాలు కల్పించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ధర్నా నిర్వహించారు. యుఎఫ్‌బియు పిలుపు మేరకు మున్సిపల్ ఆఫీసు ఎదురుగా ఉన్న ఎస్‌బిఐ బ్యాంకు ఆవరణలో యుఎఫ్‌బియు కన్వీనర్ విజయభాస్కర్, టిబిఇసిసి ప్రధాన కార్యదర్శి ధన్వంత్‌కుమార్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2012లో సమ్మెకు సిద్ధమైనపుడు రెండు వారాల్లో డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. హామీ ఇచ్చి రెండు నెలలు పూర్తయినా ఒక్క డిమాండూ పరిష్కరించలేదన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. లేనిచో ఈనెల 30, 31 తేదీల్లో దేశవ్యాప్తంగా 9 లక్షల మందితో సమ్మె చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సభ్యులు నరసింహులు, జనార్ధన్, భాస్కర్, మహేష్, ప్రవీణ్, నందగోపాల్, లక్ష్మీపతి, నిర్మలదేవి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు కృతజ్ఞతలు

తిరుపతి సిటి : తిరుచానూరు సమీపంలోని డంపింగ్ యార్డ్‌ను తరలించేందుకు చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డికి తిరుచానూరు సర్పంచ్ కె. రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆయనను కలిసిన సర్పంచ్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా స్మశాన వాటిక స్థలం అన్యాక్రాంతమైందని, పంచాయతీ పాలకవర్గం స్వచ్ఛందంగా అన్యాక్రాంతమైన స్మశాన స్థలాన్ని స్వాధీనం చేసుకుని శుభ్రం చేసినట్లు తెలిపారు. ఆ ప్రదేశంలో విద్యుత్ స్మశాన వాటిక నిర్మిస్తామన్నారు. రెండు ఎకరాల స్మశానవాటిక స్థలాన్ని పరిరక్షించాలని కలెక్టర్‌ను కోరారు.

అనాధ శవాలకు అంతిమ సంస్కారాలు

తిరుపతి సిటీ : రుయా హాస్పిటల్‌లో మరణించిన గుర్తుతెలియని నాలుగు అనాధ మతదేహాలకు తిరుపతి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఇటీవల కాలంలో మతి చెందిన నలుగురు అనాథల దేహాలను రుయా మార్చురీలో భద్రపరిచారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అక్కడికి చేరుకొని మతదేహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం ఆ మతదేహాలకు బాలాజీ కాలనీలో ఉన్న స్మశాన వాటిక వద్ద దహన క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహెబ్, రుయా ఆసుపత్రి వర్కింగ్ కమిటీ చైర్మన్ బండ్ల చంద్ర శేఖర్ రాయల్, కార్పొరేటర్ నరేంద్ర, గందోడి పవన్ రాయల్ పాల్గొన్నారు.

లడ్డు కౌంటర్‌లో చోరీ నిగ్గు తేల్చాలి

తిరుపతి సిటి : టిటిడిలో జరుగుతున్న వరుస దొంగతనాలతో భక్తుల్లో ఆందోళన నెలకొందని, తాజాగా వకుళమాత ఆలయంలో చోరీకి ప్రయత్నం జరిగిందని రాయలసీమ పోరాట సమితి నాయకులు నవీన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. డ్రోన్ కెమెరాతో తిరుమల శ్రీవారి ఆలయంపైన షూట్ చేయడం, శ్రీవారి ఆలయానికి కూతవేటు దూరంలోనే లడ్డు కౌంటర్లో చోరీ జరగడాన్ని ఎవరి వైఫల్యంగా భావించాలని ప్రశ్నించారు. లడ్డూ కౌంటర్‌లో జరిగిన చోరీ నిగ్గు తేల్చాలన్నారు. తిరుమలలో లడ్డు కౌంటర్లను జాతీయ బ్యాంకర్ల నుంచి తప్పించి కెవిఎం అనే బెంగుళూరు సంస్థకు అప్పజెప్పడం సమంజసం కాదన్నారు. సిసి కెమెరాలు, విజిలెన్స్ నిఘా ఉన్నా చోరీ ఎలా జరిగిందన్నారు.

ప్రొఫెసర్ ఉమామహేశ్వరికి ఎంబిఎస్ఐ అవార్డు

తిరుపతి సిటీ : స్విమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమామహేశ్వర్ కి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2022 దక్కింది. మైక్రో బయాలజీ సొసైటీ ఇండియా మొదటిసారిగా ప్యానల్ ఆఫ్ రెబరీలు సిఫార్సు చేసిన అభ్యర్థులకు ఎంబిఎస్ఐ 2022 అవార్డులను ప్రకటించారు. మహారాష్ట్ర నాగపూర్‌లోని రాష్ట్ర సంత తోకాడోజి మహారాజ్ యూనివర్సిటీ లో జరిగిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఆమె హాజరయ్యారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ ఆమెను అభినందించారు.

ఎస్వీ గోశాలలో పిండమార్పిడి ప్రాజెక్టుపై ఈఓ సమీక్ష

ప్రజాశక్తి - తిరుపతి సిటి

దేశీయ గోవుల పాల ఉత్పత్తిని పెంచేందుకు, మేలుజాతి దేశవాళీ గోవులను జన్యుపరంగా అభివద్ధి చేసేందుకు టిటిడి చేపట్టిన పిండ మార్పిడి ప్రాజెక్టుపై ఈవో ఏవి.ధర్మారెడ్డి, ఎస్వీ పశువైద్య వర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సమీక్ష జరిగింది. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో గల ఈవో కార్యాలయంలో ఈ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గోశాలలో సంతానోత్పత్తి సామర్థ్యం గల గోవులకు మేలుజాతి స్వదేశీ గోజాతుల పిండాలను మార్పిడి చేసి కత్రిమ గర్భధారణ కలిగించి, ఆశించిన ఫలితాలు పొందేందుకు పిండమార్పిడి విధానం దోహదపడుతుందన్నారు. అనంతరం గోశాలలో జరుగుతున్న ఫీడ్ ప్లాంట్ నిర్మాణంపై ఈఓ సమీక్షించారు. ఈ సమీక్షలో జెఈఓ సదా భార్గవి, ఎఫ్.ఎ సియేవో బాలాజీ, ఎస్వీ గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ రెడ్డి, ఎస్వీ పశువైద్య వర్సిటీ డీన్, పిండమార్పిడి ప్రాజెక్టు ఇన్చార్జి ఆచార్య వీరబ్రహ్మయ్య, రిజిస్ట్రార్ రవి పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం : కలెక్టర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా పోలీసు పెరేడ్ మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించి తగు సూచనలు చేశారు. మాక్‌డ్రిల్ రిహార్సల్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ శకటాలు, వివిధ శాఖల స్టాళ్ళ ఏర్పాటు, సాంస్కతిక కార్యక్రమాలు, స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తి ఉట్టి పడేలా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ వారిని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కనక నరస రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి జ్యోతి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య, ప్రభావతి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సమైక్య స్ఫూర్తికి దేశ రాజ్యాంగం తార్కాణం

సినీ హీరో మాణ్యం కృష్ణ గేట్ కళాశాలలో "యువతరంగ్"

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'విభిన్నమైన, పటిష్టమైన మన దేశ రాజ్యాంగం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకుంది.. ఈ సమైక్య స్ఫూర్తి తో సంఘటిత దేశ భావనతో ఏటా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం' అని సినీ హీరో, 100 డ్రీమ్స్ సంస్థ అధ్యక్షులు మాణ్యం కృష్ణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక గేట్ కళాశాలలో "యువ తరంగ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. యువతకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాణ్యం కృష్ణ మాట్లాడుతూ.. యువతకు, సాధారణ ప్రజానీకానికి చట్టాలపై, రాజ్యాంగం పౌరులకు కల్పిస్తున్న హక్కులు, బాధ్యతల పట్ల ప్రజలను చైతన్య పరచాలనే లక్ష్యంతో యువతరంగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఆర్థిక సంస్కరణలు దేశ పురోగతికి దోహదం చేస్తుందని వెల్లడించారు. రాజ్యాంగ పత్ర తయారీలో అద్భుతమైన మేధా సంపన్నులు ఉండటం మన అదష్టమని వివరించారు. అసాధారణమైన నాటి స్త్రీలు, పురుషులు కొత్త ఉదయం కోసం ముందు నిలిచారని పేర్కొన్నారు. వారంతా ప్రతి అధికరణం, ప్రతి వాక్యం, ప్రతి పదం ప్రజల శ్రేయస్సుకు దోహదకారిగా ఉండాలన్న దష్టితో ప్రజల తరఫున ఆలోచించి రాజ్యాంగ రూపకల్పన చేశారని గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా నిర్మాణ సంఘానికి అధ్యక్షులుగా ఉండి రాజ్యాంగ పత్రానికి తుది రూపం ఇచ్చారన్నారు. ప్రజాస్వామ్యం, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం మన గణతంత్రానికి పునాదిగా నిలుస్తున్నాయన్నారు. ఈ విలువలు మనకు వారసత్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను రాయలసీమ వ్యాప్తంగా విస్తతంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

గాంధీ పురంలో మోహిత్ రెడ్డి మహా పాదయాత్ర

తిరుపతి సిటీ : తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన మహా పాదయాత్ర బుధవారం గాంధీ పురం పంచాయతీలో సాగింది. 31వ రోజు గడప గడపకు మహాపాదయాత్ర సందర్భంగా కేక్ కట్ చేసిన ఎంపీపీ మోహిత్ రెడ్డికి గాంధీపురం పంచాయతీలో ఘన స్వాగతం లభించింది. సర్పంచ్ కట్టమంచి లక్ష్మీ శెల్వం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన చాక్లెట్ మాలతో మోహిత్ రెడ్డిని ఘనంగా సత్కారించారు. క్రేన్ ద్వారా భారీ ఘజమాలతో ఉప సర్పంచ్ మన్నూరు లక్ష్మీ శివకుమార్ పలికారు. పంచాయతీలో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, మండల ప్రెసిడెంట్ పార్లపల్లి దామోదర రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు జయకర్ తదితరులు పాల్గొన్నారు.

మహర్షి అభ్యుదయ సేవా సంస్థ మాస్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణను ప్రారంభించిన మోహిత్‌రెడ్డి, సంస్థ అధ్యక్షులు జ్ఞానశేఖర్‌రెడ్డి

శిక్షణను సద్వినియోగం చేసుకోండి : ఆచార్య ఆర్ జి సొంకావేడ్

ప్రజాశక్తి - క్యాంపస్

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాదిక అమత్ మహోత్సవంలో భాగంగా సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం, మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, శివాజీ యూనివర్సిటీ కొల్హాపూర్ ,డిఎస్టి పర్స్ సెంటర్ ఎస్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారం రోజుల శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్టూటి, పిఎంయు కోఆర్డినేటర్ ఆచార్య ఆర్ జి సొంకావేడ్ పిలుపునిచ్చారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని డిఎస్టి పర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వారం రోజుల సైనిర్జిటిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం యుటిలైజింగ్ ద సైంటిఫిక్ అండ్ టెక్నాలజికల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం నుంచి వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సైన్స్ పరిశోధనా రంగాలలో పట్టు సాధించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల విభాగాధిపతులు ఆచార్య పద్మావతి, డాక్టర్ కె.వి సరితా రెడ్డి, డాక్టర్ సునీత, రూసా కోఆర్డినేటర్ రాయల్, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల గోడు పట్టని మోడీ : సిపిఐ

తిరుపతి సిటి : విశాఖ ఉక్కు పరిశ్రమను ఆంధ్రప్రజల బలిదానాలతో సాధించకుంటే మోడీ ప్రభుత్వం ప్రైవేట్ సంస్తలకు అమ్మేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మడాన్ని తక్షణం నిలుపుదల చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట ఎఐటియుసి ఆధ్వర్యంలో కె.కుమార్‌రెడ్డి అధ్యక్షతన నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, నాయకులు సుధాకర్‌రెడ్డి, రాధాక్రిష్ణ, చిన్న ంపెంచలయ్య, విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పర్యాటక దినోత్సవ వేడుక

క్యాంపస్ : ఆర్థిక వ్యవస్థకు పర్యాటక రంగం కీలక పాత్ర పోషిస్తుందని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ రాజారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ శ్రీనివాస ఆడిటోరియం నందు జిల్లా పర్యాటక శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ పర్యాటక దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. సాంస్కతిక కార్యక్రమాల అనంతరం వైస్ ఛాన్సర్ రాజా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ మన దేశ ఆర్థిక వ్యవస్థకు పర్యాటక రంగం ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. పర్యాటక రంగం ప్రాముఖ్యత, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కతిక విలువలపై సమాజంలో అవగాహన పెంపొందించడానికి ప్రతి ఏటా పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. పర్యాటక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, వక్తత్వ వంటి పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థిని, విద్యార్థులకు మొమెంటోలు, సర్టిఫికెట్స్‌ను అందజేశారు. రీజనల్ డైరెక్టర్ ఏ.పి.టూరిజం అథారిటీ ఈ.ఓ రామ్ ప్రసాద్, భారత ప్రభుత్వ పర్యాటకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాథ్ రెడ్డి ,ఎన్.సి.సి గ్రూప్ కమాండర్స్ మంజిత్ పాల్గొన్నారు.

అర్హులందరికీ వైఎస్ఆర్ భూ పంపిణీ

ప్రజాశక్తి-బాలాయపల్లి: అర్హులైన వారందరికీ వైఎస్ఆర్ భూ పంపిణీ పథకం ద్వారా పంపిణీ చేయాలని మండల సచివాలయం కన్వీనర్ తాళ్లూరు వెంకట బంగారు ప్రసాద్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం తహసీల్దారు అజ్మీత్తుల్లఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని పేదలు సాగు చేసుకుంటున్నా గయ్యాళి భూములుగాకు భూహక్కు కల్పించాలని కోరారు. అంతేకాకుండా కొంతమంది భూములను కొనుగోలు చేసుకుని వాటిని రిజిస్ట్రేషన్ చేసుకోలేక అవస్థలు పడుతున్నారు. సాదా బయ్ నామ కింద వారికి శాశ్వత హక్కు కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి -గూడూరు : గూడూరు మునిసిపల్ కమిషనర్ గత రెండు నెలలుగా మున్సిపల్ కార్మికులకు 10 నెలల జీతాలు బకాయిలు చెల్లించాలని, ఇంత వరకు ఇవ్వలేదని జీతాలు అడిగితే సిబ్బంది దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నారని వాపోయారు. సమస్యలు చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వకపోవడం.. కార్మికులపై కమిషనర్ దురుసుగా ప్రవర్తించడం బాధాకరంగా ఉందన్నారు. రావాల్సిన జీతాలు వెంటనే చెల్లించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు అనుబంధం రాష్ట్ర కమిటీ సభ్యులు బిల్లు.పాటి గోపీనాథ్, రైతు సంఘం కార్యదర్శి జోగి శివకుమార్, కె.వి.పి.ఎస్. పట్టణ కార్యదర్శి అడపాల ప్రసాద్, ముత్యాలయ్య, సి.ఐ.టి.యు. జిల్లా కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, తిరుపతి జిల్లా సి.ఐ.టి.యు. ఆటో కార్మిక సంఘం నాయకులు బి.వి రమణయ్య, సురేష్, మున్సిపల్ పట్టణ కార్యదర్శి డి.కోటి, కోశాధికారి మహేంద్ర, కమిటీ సభ్యులు శాంతి, వర్దన్, శ్రీనివాసులు, అంకయ్య, ఆనంద్, మధు, మణి, సాయి, పద్మమ్మ, పోలమ్మ, సంపూర్ణమ్మ పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బొల్లినేని

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: రానున్న శాసనసభ ఎన్నికల్లో బొల్లినేని జగన్నాథం నాయుడు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయబోతున్న విషయం అందరికీ తెలిసిందే. ఇందులో భాగంగా బుధవారం మండలంలోని అక్కుర్తి పంచాయతీలో ఉన్న పలువురు మాజీ సర్పంచులను ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి జరగబోయే శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరి అండదండలు.. సహాయ సహకారాలు మెండుగా కావాలని మాజీ సర్పంచులను మండల నాయకులను ఆయన కోరారు. కార్యక్రమంలో అక్కుర్తి మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, శివప్రసాద్, కూనాటి నాగరాజు, మాజీ ఎం.పీ.టీ.సీ సుబ్బారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య భాస్కర్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్ర ఆచార్యులుగా డి. భాస్కర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని ఎస్వీయూ ఉపకులపతి అన్నారు. మంగళవారం మధ్యాహ్నం బెంగళూరులో మతిచెందిన వారికి బుధవారం రసాయనశాస్త్ర విభాగాధిపతి ఆచార్య పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాపసభలో వారు ప్రసంగించారు. ఈ సంతాపసభలో పాల్గొన్న ఆచార్యులు సి డి రెడ్డి,శేషయ్య ,యుగంధర శ్రీధర్, వెంకటసుబ్బానాయుడు, పద్మజ , సురేష్ రెడ్డి , రామిరెడ్డి , మాధవి , జ్యోతి, మధుసూధన రెడ్డి వారి సేవలు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని , వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

గర్భిణులకు పౌష్టికాహారం అవసరం

ప్రజాశక్తి -రేణిగుంట: విప్పుమానుపట్టడ పంచాయతీ పరిధిలో బుధవారం గర్భిణులకు సర్పంచ్ లక్ష్మీపతి ఆధ్వర్యంలో జగనన్న సంపూర్ణ పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణులకు పౌష్టికాహారం ఎంతో అవసరం అన్నారు. నవరత్నాల్లో భాగంగా రాష్ట్రంలో జగనన్న సంపూర్ణ పోషణ కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నాటుబాంబులతో బెదిరింపులు

ప్రజాశక్తి -సత్యవేడు: అల్లప్పగుంట గ్రామంలోని దళితులపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేయడం కోసం దళితులు ఇంటిచుట్టు నాటు బాంబులు పేల్చిన అనుమానాస్పద వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణాచలం బుధవారం డిమాండ్ చేశారు. దళితులకు సంబంధించిన భూములను తక్కువ ధరకు కొనుగోలు వివాదం నెలరోజులు గా జరుగుతుందని.. దళితులను లొంగదీసుకోవడం కోసం నాటు బాంబులు పెట్టి పెంపుడుకుక్క లను రెండు బాంబులతో పేల్చి వేశారని ఆవేదన వేక్తం చేశారు. భూ వివాదానికి కారణం అయిన నాగరాజు, దేశయ్య, శివయ్య, కోటేశ్వరరావు, దొరస్వామిలను వెంటనే అరెస్టు చేసి సమగ్ర విచారణ చేసి బాధిత కుటుంబ న్యాయం చేయాలని కోరారు.అనంతరం సత్యవేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అంగన్‌వాడీల సమస్యలకు పరిష్కారం చూపాలి

పుత్తూరు ఐసిడీఎస్ కార్యాలయం వద్ద..

తొట్టంబేడు మండలంలో అంగన్‌వాడీల నిరసన

కోట ఐసిడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ పేర్కొన్నారు. అంగన్వాడీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం పుత్తూరు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్, దళిత గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి వై నందయ్య మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు పండుగ వచ్చినా ఇంతవరకు జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చెందారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా, ఫేస్ యాప్ ను రద్దు చేయాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, మినీ కార్యకర్తలను మెయిన్ వర్కర్లగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండు చేశారు. యూనియన్ నాయకులు విజయ, రాధమ్మ, లలిత, ముని కుమారి, హైమావతి, ప్రమీల, అన్నపూర్ణ, అంబికా, భారతి, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

కోట: అంగన్వాడీలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేస్ యాప్‌ను తక్షణమే రద్దు చేయాలని అంగన్వాడీ మండల అధ్యక్షురాలు జయశ్రీ, కార్యదర్శి పద్మలీల అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్వాడీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

తొట్టంబేడు: అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేసే సిబ్బందికి కనీస వేతనం చెల్లించాలని ఆ సంఘం నేతలు డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తొట్టంబేడు ఐసిడీఎస్ కార్యాలయం ఎదుట బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్ వాడీ కార్యకర్తలు, సహాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం చెల్లించకుండా ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటోందన్నారు. ఫేస్ యాప్ రద్దు చేయాలని సిబ్బంది డిమాండు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అంగన్ వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గంధమని, యూనియన్ నేతలు రాజేశ్వరి, రేవతి, పూర్ణ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర విజయవంతం ఖాయం



పుత్తూరులో ...

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువత భవిష్యత్తు కోసమే టీడీపీ అని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట మహా పాదయాత్ర చేస్తున్నారని టిఎన్‌పియుసి చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు మాధవనాయుడు తెలిపారు. వడమాలపేట మండల పరిధిలోని పాదిరేడు గ్రామపంచాయతీలో వెలసిన శ్రీ నాగాలమ్మ దేవస్థానంలో యువగళం పాదయాత్ర పేరుతో నారా లోకేష్ ఈనెల 27 వ తేదీన కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు చేపట్టనున్న పాదయాత్రకి ఎలాంటి ఆటంకాలు, అడ్డంకులకు లేకుండా దిగ్విజయంగా సాగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జానా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి హేమావతి, ఉపాధ్యక్షుడు రవి రెడ్డి,పార్లమెంట్ అధికార ప్రతినిధి ధనంజయలు నాయుడు చిత్తూరు పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న, రైతు రాష్ట్ర కార్యదర్శి దాము, టిఎన్టియుసి పార్లమెంటు ఆర్గనైజేషన్ సెక్రటరీ బాలకష్ణ, సుకన్య, చెంగమ్మ, పార్వతి, వాణి, రాజేశ్వరి, పుష్పమ్మ, రాణెమ్మ, లక్ష్మి దేవి, ఇంద్రాణి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: సైకో పాలనకు చరమగీతం పాడి.. సైకిల్ పాలనకు నాంది పలికేందుకు టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన 'యువ గళం' పాదయాత్ర కు 'బిసి దళాలు' బాసటగా నిలవాలని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుమ్మడిపూడి దశరథ ఆచారి పిలుపునిచ్చారు. లోకేష్ యువగళం పాదయాత్రకు ఎలాంటి అడ్డంకులు లేకుండా, విజయవంతంగా పూర్తి కావాలని కాంక్షిస్తూ తొట్టంబేడు మండల కేంద్రమైన తొట్టంబేడు రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు.ఆసరా పేరుతో బిసిలకు టోకరా పెట్టి, బడుగు బలహీన వర్గాల బతుకులను ఛిద్రం చేసిన జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పడానికి ముందడుగు వేసి, యువ గళం పేరుతో పాదయాత్ర చేయబోయే లోకేష్ బాబుకు బిసి దళం వెన్నుదన్నుగా నిలుస్తుందని ఉమేష్ స్పష్టం చేశారు. నారా లోకేష్ ఈ నెల 27 నుండి కుప్పంలో మొదలుపెట్టే 'యువ గళం' పాదయాత్రకు అన్ని వర్గాల, మతాల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ప్రతాప్, శ్రీనివాసులు రెడ్డి, బీమాల మునికష్ణ, భువన, మునిరాజా యాదవ్, గోవిందు, రామకష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27వ తేదీ నుంచి 400 రోజుల పాటు చేపట్టనున్న 'యువగళం' పాదయాత్రకు బీసీ దళాలు బాసటగా నిలుస్తాయని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథాచారి, తెలుగునాడు విద్యార్థి సమాఖ్య రాష్ట్ర మాజీ కార్యదర్శి ఉమేష్ రావు తెలిపారు. వైసీపీ అధినేత జగన్ అధికారం చేపట్టిన దగ్గర నుంచి ప్రజలను కష్టాల పాలు చేసి దోచుకోవడం–దాచుకోవడం పైనే దష్టి పెట్టారన్నారు. అరాచకానికి పెద్దపీట వేసి... అభివద్ధిని అటకెక్కించిన జగన్ రెడ్డి దుష్ట పరిపాలనకు చరమగీతం పాడేందుకు లోకేష్ బాబు చేపట్టిన 'యువగళం' పాదయాత్ర చేస్తున్నారన్నారు. ఈ పాదయాత్రకు బీసీ దళాలు బాసటగా ఉంటాయన్నారు.

యువగళం పాదయాత్ర ఎటువంటి అడ్డంకులు లేకుండా విజయవంతంగా పూర్తి కావాలని కాంక్షిస్తూ తొట్టంబేడు మండల కేంద్రమైన పాతూరులోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొట్టంబేడు గ్రామంలోని బీసీ వర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సంఘీభావం ప్రకటించి 108 కొబ్బరి కాయలు కొట్టి మొక్కుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ వన్నెకుల క్షత్రియ సాధికార కమిటీ సభ్యులు మిన్నల రవి, గాండ్ల తెలికుల సాధికార కమిటీ సభ్యులు కన్నావరం హరిబాబు, తెలుగు యువత రాష్ట్ర మీడియా సమన్వయకర్త కేవీ ప్రతాప్, తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం నాయకులు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, బీమాల మునికష్ణ, భువన, మునిరాజా యాదవ్, గోవిందు, రామకష్ణ యాదవ్, నాగరాజు, మురళి, చింత గింజల సునీల్, మణి యాదవ్, పోలూరు గోపాల్ రెడ్డి, వీరయ్య, తెలుగు మహిళలు పుష్పలత, సునీత, సుబ్బమ్మ, వీరమ్మ, నిరోషా, లక్ష్మి, నందిని, సుభాషిణి, రాజమ్మ, అంకమ్మ, మారెమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యువగలం ఒక చరిత్ర సష్టిస్తుందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాత్ర రాష్ట్రంలోని ప్రతిఒక్కరి భవిష్యత్తు కోసమని, అరాచకుల పరిపాలనకు ముగింపు పలుకుతుందన్నారు. దేశ చరిత్రలో ఒక విజయవంతమైన యాత్రగా నిలపాలని కోరారు.

ఫ్లెక్సీలను కొనసాగించాలని వినతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): గత 23 సంవత్సరాల నుంచి ఫ్లెక్సీ బ్యానర్లను తయారు చేసుకుంటూ కుటుంబాలను, పిల్లల చదువులను కొనసాగించుకుంటున్నామని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి ఫ్లెక్సీలు నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడంతో రోడ్డున పడుతున్నామని యాడ్స్ ఫ్లెక్స్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ నాయకులు సుధాకర్ బాబు మాట్లాడుతూ క్లాత్ ఫ్లెక్సీలు మాత్రమే వాడాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నామని, క్లాత్ ఫ్లెక్సీల ముడిసరుకు ధరలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అందులోనూ క్లాత్ ఫ్లెక్సీలకు ముడిసరుకు అందుబాటులో కూడా లేదన్నారు. ఒకవేళ ప్రభుత్వం ఫ్లెక్సీలను కఠినంగా నిషేధించాల్సి వస్తే, ఫ్లెక్సీల వత్తినే నమ్ముకుని జీవిస్తున్న మాకు ప్రభుత్వం ఫ్లెక్సీ వత్తిదారునికి నెలకు రూ.15 వేలు జీవన భతిని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో చిట్టిబాబు, హరిబాబు, గిరి తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ సంపద పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-క్యాంపస్: చారిత్రక, వారసత్వ పర్యాటక ప్రదేశాలను పర్యవేక్షించడం అందరి బాధ్యత అని పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్ గుర్తు చేశారు. బుధవారం జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా స్థానిక జీవకోనలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవాసియ విద్యాలయ పాఠశాల విద్యార్థులను చంద్రగిరి కోటకు తీసుకెళ్లి కోటకు ఉన్న చారిత్రక ప్రాముఖ్యతను వారికి వివరించారు. ఈ సందర్భంగా దాదాపు 50 మంది విద్యార్థులకు చంద్రగిరి కోటలో ఉన్న మ్యూజియం, రాణి మహల్, రా జా మహల్ లకు ఉన్న ప్రాముఖ్యతను వివరించడంతోపాటు వాటిని ఎలా పరిరక్షించుకోవాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పర్యాటక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన నిర్వహించుకోవడం అందులో భాగంగా విద్యార్థులకు చారిత్రక, వారసత్వ సంపదపై అవగాహన కల్పించడం కోసం విద్యార్థులను చంద్రగిరి కోటకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తిరుపతి పర్యాటక శాఖ అసిస్టెంట్ మేనేజర్ అపర్ణ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ అధ్యాపకులు ఆచార్య ప్రయాగ, ఆచార్య విజయకుమార్ రెడ్డి, ఆచార్య పద్మజ, డాక్టర్ తిమ్మప్ప, పర్యాటక శాఖ విద్యార్థులు పాల్గొన్నారు.

'మా కులంపై అనవసర వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సంక్రాంతి సంబరాల్లో వెస్ట్ గోదావరి జిల్లా పాలకొల్లు టౌన్ లో సినీ రచయిత చేగుండి అనంత శ్రీరామ్, టాప్ తెలుగు టీవీ ఛానల్ లో త్రిపురనేని వరప్రసాద్ భట్టురాజుల కులాన్ని కించపరుస్తూ మాట్లాడారని.. ఇకపై మా కులంపై అనవసర వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని తిరుపతి జిల్లా భట్టురాజు సంక్షేమ సంఘం అధ్యక్షులు డివిఎస్ రాజు తీవ్ర స్థాయిలో స్పందించారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరికైనా మాట్లాడుకునే స్వేచ్ఛ ఉంటుందని.. అలా అని ఎదుటివారి కులాన్ని కించపరుస్తూ మాట్లాడటం వారి సంస్కారానికి తగదన్నారు. నిజానికి భట్టురాజులు అనే వారు బ్రాహ్మణ కులానికి చెందిన వారన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా జీవో నెంబర్ 60 ను జారీ చేశారని, దీని ప్రకారం టీవీషోల్లో, సినిమాల్లో, రాత పూర్వకంగా, సభల్లో, ఉపన్యాసాల్లో భట్టురాజుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవచ్చన్నారు. చేగొండి అనంత శ్రీరామ్, త్రిపురనేని వరప్రసాద్ లపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని, అక్కడ చర్యలు తీసుకోకపోతే కోర్టులో ప్రైవేటు కేసును వేస్తామని సంక్షేమ సంఘం సభ్యులు అనంత కుమార్ రాజు స్పష్టం చేశారు. కార్యక్రమంలో నందకుమార్ రాజు, హరి, సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో అన్నివర్గాలకు సంక్షేమం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: జగనన్న ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు. అందించడమే గడపగడపకు మన ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. తొరూరు సచివాలయం పరిధిలోని గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. ఎంపీపీ మునివేలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌సీ రెడ్డి కళాశాలలో ఎనర్జీ కన్జర్వేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): డాక్టర్ ఆర్ సి రెడ్డి డిగ్రీ కళాశాలలో బుధవారం డిపార్ట్మెంట్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, ఏపీఎస్సిహెచ్ఈ వారి సౌజన్యంతో ఎనర్జీ కన్జర్వేషన్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ ఆర్ సి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని కళాశాలలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి సత్యవతి, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సుధారాణి, టీచింగ్ అసిస్టెంట్ ఓబులేషు, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భద్రాచల రామదాసు జయంతి



ప్రజాశక్తి- తిరుపతి : స్థానిక ఎస్వీ సంగీత నత్య కళాశాలలో బుధవారం భద్రాచల రామదాసు జయంతి ఘనంగా నిర్వహించారు. మ్యూజిక్ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ ఆధ్వర్యంలో వందమంది కళాకారులచే ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు రామదాసు పరమభక్తితో రాముడుపై ఏవైతే పాటలతో రాముడిని పరవశింప చేశాడో ఆ రచనలను పాడుతూ ఆయనను స్మరిస్తూ గుర్తు చేసుకున్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

కానిస్టేబుల్ శంకర్‌రెడ్డి నుంచి రక్షించండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి ఎస్టీవీ నగర్‌లోని గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ 5బ్లాక్ లో జి5 అపార్ట్మెంట్ ప్లాట్ కొనుగోలుచేసి రెన్యువేషన్ చేసుకుంటుంటే పనులకు తరచూ ఆటంకాలు కరిగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ ఈ ఏడాది 23న తమ ఫ్లాట్ డోర్ ముందు గోడ కట్టించాడని ప్లాట్ యజమానులు పి.దిలీప్ కుమార్ రెడ్డి, పి.భారతి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శంకర్ రెడ్డి ఆగడాలపై ఏడాది కాలంగా న్యాయం కోసం పోరాడుతున్నామని, ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి ఇవ్వగా కలెక్టర్ జిల్లా ఎస్పీను కలవాలంటూ సూచించారన్నారు. ఈ ఏడాది ఏడవ తేదీన జిల్లా ఎస్పీని కలిసి శంకర్ రెడ్డి ఆగడాలను వివరించామన్నారు. దీనిపై స్పందించిన ఎస్పీ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. సోమవారం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని తీసుకువచ్చి చేతిలో కత్తి ఉంచుకొని మమ్మల్ని బెదిరిస్తూ ఇంటి ముందు గోడ కట్టించాడని ఆరోపించారు. మాకు మద్దతుగా వచ్చిన మానవ హక్కుల సంఘం ప్రతినిధి హీనాను కూడా దుర్భాష లాడారన్నారు. ఈ ఘటనపై మళ్లీ ఈస్ట్ పోలీస్ స్టేషన్ కు వెళితే సివిల్ వివాదమని శంకర్ రెడ్డిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, శంకర్ రెడ్డి కారణంగా తమకు, తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, ఉన్నతాధికారులు కలుగజేసుకొని న్యాయం చేయాలని కోరారు.

ఎన్‌హెచ్‌ఆర్ఎస్‌జేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వాలముని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పునబాకం వాలముని నియమితులయ్యారు. ఈ మేరకు కమిషన్ జాతీయ అధ్యక్షులు, వ్యవస్థాపకులు డాక్టర్ మెహతాబ్ రాయ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు వాలమునిని నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఎన్ హెచ్ ఆర్ ఎస్ జే సి గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా ఎం. కోటేశ్వరరావు, నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా కలైమలి పవన్ కుమార్ ను నియమిస్తూ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. కమిషన్ ఆశయాలకనుగుణంగా అందరూ పనిచేయాలని సూచించారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రతి ఒక్క విద్యార్థిలో తాము ఎంచుకున్న అంశంలో నెగ్గాలన్న తపన, పోటీతత్వం పెరగాలని శ్రీకాళహస్తి ఎంఈఓ భువనేశ్వరి అన్నారు. పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో ఉన్న అమరావతి జూనియర్ కళాశాలలో బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని పదో తరగతి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అమరావతి కాలేజీ యాజమాన్యం, లక్ష్మీ నరసింహ ట్రస్ట్ సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహించారు. ఎంఈఓ భువనేశ్వరి, అమరావతి కాలేజీ కరస్పాండెంట్ డాక్టర్ ఈ. ప్రసూన, డైరెక్టర్ వంజీవాకం కల్పన, ప్రిన్సిపల్ బి.రాజేష్, ట్రస్ట్ వ్యవస్థాపకుడు పసుపులేటి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కృషితో పుత్తూరు అభివృద్ధి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాష్ట్ర మంత్రి ఆర్‌కే రోజా కృషితో రూ.135 కోట్లతో పుత్తూరు పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ హరి అన్నారు. పుత్తూరు మున్సిపాలిటీ సాధారణ సమావేశం స్థానిక కార్వేటినగరం రోడ్డులోని వైయస్సార్ భవనంలో బుధవారం ఛైర్మన్‌తోపాటు వైస్ ఛైర్మన్లు జయప్రకాష్, శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో అజెండా చదివి వినిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేఎల్‌ఎంఎన్ రెడ్డి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మినీ బ్రహ్మోత్సవాలకు టీటీడీ సన్నద్ధం

ప్రజాశక్తి-తిరుమల: సూర్య జయంతి సందర్భంగా జనవరి 28న రథసప్తమిని తిరుమలలో ఘనంగా నిర్వహించేందుకు సన్నద్ధం అవుతున్నామని టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బుధవారం జెఈఓలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ తో కలిసి ఈవో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విధులను మరింత అంకితభావంతో నిర్వహించి రథసప్తమి వేడుకలను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేకంగా చేపట్టిన ఏర్పాట్లను తెలిపారు.

IN THE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE OF TIRUPATI
A.S. No. 51 OF 2022
P. Niranjan Reddy ... Appellant
Vs
A Uma Rani and others ... Respondent
To
R2. M MuniKrishna Reddy S/O M Krishna Reddy, Durgasamudram Village & Post, Tirupati rural Mandal, Tirupati District.
R3. N.Subramanyam Naidu S/o N Jayrama Naidu, Kammakandriga Village & Post, Ramachandrapuram Mandal, Tirupati District.
Please take notice that the above appeal filed by the appellant against the Judgement in O.S.564/2014 on the file of Additional Senior Civil Judge, Tirupati is posted to 09.02.2023 for your appearance either in person or through your advocate. Failing which the above appeal will be decided exparte
(By the order of the Court)
MATTA PURUSHOTHAM REDDY
Advocate for Appellant

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

గణతంత్ర దినోత్సవ
ప్రత్యేక సంచిక

ఎడివిటి ఫీచర్ - తిరుపతి జిల్లా, చిత్తూరు జిల్లా

గురువారం 26-01-2023

భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా... (ప్రతిజ్ఞ 6లో)

తిరుపతి పుర ప్రజలకు మరియు అధికారులకు,
పంచాయతీ సిబ్బందికి,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు 74వ
గణతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
బ్రాహ్మణపట్టు గ్రామ పంచాయతీ
కార్యాలయం మరియు సచివాలయ సిబ్బంది

74 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

గూడూరు పట్టణ
ఉపాధ్యాయ బృందానికి
విద్యార్థులకి ,ప్రజలకి, రైతులకి,
అధికారులకి ,ప్రజాప్రతినిదులకి
హృదయపూర్వక శుభాకాంక్షలు

శ్రీ పొణకా శివకుమార్ రెడ్డి
ప్రముక పారిశ్రామిక వేత్త , పి.యస్.ఆర్.ట్రస్ట్ చైర్మన్ ,గూడూరు

శ్రీమతి పొణకా దేవసేనమ్మ
చైర్మన్
రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్రకార్పోరేషన్

26 january

తిరుపతి పుర ప్రజలకు మరియు అధికారులకు,
పంచాయతీ సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
74వ
గణతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
పద్మావతి పురం గ్రామ పంచాయతీ
కార్యాలయం మరియు సచివాలయ సిబ్బంది

74 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

గూడూరు పట్టణ
ప్రజలకి,మాకస్టమర్లకు ,
అధికారులకి ,ప్రజాప్రతినిదులకి
శ్రేయేబిలాషులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

HOTEL MAHENDRA ELITE

కోట రామారావు 98852 70013
కోట రాజేంద్ర ప్రసాద్ 94400 77773
కోట లక్ష్మణరావు 98485 13445

గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా, హాస్పిటల్ రోడ్, గూడూరు

ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు,
విద్యార్థినీ, విద్యార్థులకు, వారి
తల్లిదండ్రులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
74వ
గణతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
వెంకటగిరి పబ్లిక్ హైస్కూల్
రాఘవేంద్రా నగర్, సత్యనారాయణ పురం పోస్ట్, తిరుపతి

అత్యుత్తమ విద్యకు నెలవు 'బృందావన్'

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్

ఉన్నత ప్రమాణాలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులతో విద్యార్థుల భవిషత్తుకు ఉపయోగపడేలా విద్యాబోధన అందిస్తూ దినదినాభివృద్ధి చెందుతోంది 'బృందావన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్'. చిత్తూరు నగరంలోని నాగాలమ్మ గుడి, సంతపేటలో ఏర్పాటు చేసిన పాఠశాల చిత్తూరు నగరంతో పాటు పరిసర గ్రామాల్లో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తోంది. సువిశాలమైన క్రీడా మైదానం, విశాలమైన తరగతి గదులతో ఏర్పాటు చేసిన ఈ పాఠశాల అనతి కాలంలోనే చిత్తూరు వాసుల ఆదరాభిమానాలను సంపాదించుకుంది. ఈ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు చదువుతో పాటు క్రమ శిక్షణ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించేలా పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహం అందిస్తోంది.

నర్సరీ నుండీ ఇంటర్ వరకు సెంట్రల్ బోర్డు స్కూల్ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీల పరీక్షల్లో రాణించే విద్యార్థులను సిద్ధం చేస్తోంది. పోటీ పరీక్షల్లో విద్యాభోదన చేస్తున్నారు.

- ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథామేటిక్స్, కంప్యూటర్‌సైన్సు.
- ఫిజిక్స్, కెమిస్ట్రీ బయాలజి, కంప్యూటర్ సైన్సు.

- మేథామేటిక్స్, క్యూనికేషన్, బిజినెస్ స్టడీస్, అకోనాటసీ.
- అకోనాటసీ, కమ్యూనికేషన్, బిజినెస్ స్టడీస్, కంప్యూటర్‌సైన్సు.
- ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథామేటిక్స్, బయాలజి.

ఐఐటి, జేఈఈ, నిట్, ఆల్‌ఎంఎస్ వంటి రంగాల్లో బృందావన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభచాటుతున్నారు. చక్కటి వాతావరణంలో అన్ని తరగతుల విద్యార్థులకు డిజిటల్ బోధన అందిస్తోంది. సైన్సు ప్రయోగశాల, లైబ్రరీ అందుబాలో ఉంటోంది. సిబిఎస్ఈ విద్య కోసం సుదూర ప్రాంతాలకు తమ పిల్లల్ని పంపేవారు. చిత్తూరు నగరంలో బృందావన్ పాఠశాల అందుబాటులోకి రావడంతో ఇదో మంచి అవకాశంగా భావించి తమ పిల్లలకు సిబిఎస్ఈ విద్యను అందించేందుకు బృందవన్ ఇంగ్లీస్ మీడియం స్కూల్ ఓ మంచి అవకాశాన్ని కల్పించింది.

క్యాన్సర్ నివారణే 'టాటా' లక్ష్యం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రస్తుత ఆధునికయుగంలో ప్రజల ప్రాణాలను తొలిచేస్తున్న అతిపెద్ద ప్రమాదకారి క్యాన్సర్. భారతదేశాన్ని క్యాన్సర్ రహిత దేశంగా మార్చాలనే లక్ష్యంతో రతన్‌టాటా నడుంబిగించారు. దేశ వ్యాప్తంగా ప్రముఖ నగరాల్లో ఆసుపత్రులను నెలకొల్పి ప్రజలకు ఉచితంగా వైద్యం అందించేందుకు పూనుకున్నారు. కరువుప్రాంతమైన రాయలసీమలో క్యాన్సర్ మహమ్మారి ఎక్కవగా ఉందని పరిశోధకులు ద్వారా తెలుసుకుని, ఈ ప్రాంతంలో క్యాన్సర్ నివారణకు చర్యలు ముమ్మరం చేయాలని తలిచారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలున్న ప్రాంతం, కుటుంబ పోషణ కోసం ఇల్లాలు, ఇంటి యాజమాని దుబాయి, సౌది అరేబియా వంటి ప్రాంతాలకు వెళ్లి, అక్కడ కాయకష్టం చేస్తూ కుటుంబానికి దూరంగా బతుకుతున్న వైనాన్ని విని దిగ్భ్రాంతికి లోనయ్యారు. అలాంటి వారికి ఖరీదైన క్యాన్సర్ వైద్యం తీసుకునేందుకంటే మరణించడమే మేలన్న దృక్పథం ఉందని తెలుసుకున్నారు. వారికి ఉచితంగా క్యాన్సర్ వైద్యం అందించాలని భావించారు. కరువు ప్రాంతంలో క్యాన్సర్‌ను అరికట్టేందుకు వెనువెంటనే టిటిడితో సంప్రదించి, తిరుపతిలో అత్యాంత అధునికమైన క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణానికి పూనుకున్నారు. అంతే కోట్లాది రూపాయల వ్యయంతో అత్యాధునిక సదుపాయలతో, కార్పొరేట్ వైద్యం సైతం పేదలకు ఉచితంగా అందించే సరికొత్త క్యాన్సర్ హాస్పిటల్ (ఎస్‌విఐసిసిఏఆర్) రూపుదిద్దుకుంది.

టిటిడి యాజమాన్యం తిరుపతి-చెర్లోపల్లి రోడ్డులోని సైన్స్ సెంటర్‌కు అత్యంత సమీపంలో టాటా క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణానికి స్థలాన్ని మంజూరు చేసింది. 300 పడకల సామర్థ్యంతో శ్రీవెంకటేశ్వర ఇన్స్టూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్సడ్ రీసెర్చ్‌ను అలమేలు ఛారిటిబుల్ ఫౌండేషన్ (ఏసిఎఫ్) పర్యవేక్షణలో నిర్మించేందుకు నిర్ణయించారు. 2018 ఆగస్టు 31న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టాటా ట్రస్ట్ చైర్మన్ రతన్ ఎన్.టాటా, ట్రస్టీ ఆర్‌కె.కృష్ణకుమార్, మేనేజింగ్ ట్రస్టీ ఆర్.వెంకటరమణన్, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఎస్‌విఐసిసిఏఆర్ డైరెక్టర్ పి.నారాయణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా భూమిపూజ చేశారు. వెనువెంటనే ఆ ప్రాంతంలో తాత్కాలికంగా వైద్యసేవలను అందించేందుకు జర్మనీ షెడ్లు నిర్మించి, గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక బస్సును పంపి, అత్యవసర సేవలు అవసరమైన వారికి ఆ షెడ్లలో వైద్యం అందించే ఏర్పాట్లు చకచక జరిగిపోయాయి. యుద్ధప్రతిపాదికన పనులు ప్రారంభమయ్యాయి. కరోనా మహమ్మారి విజృంభించడంతో నిర్మాణ పనులు నత్తనడకన సాగాయి. కూలీలు పని చేసేందుకు భయాందోళనకు గురయ్యారు. అయినా నిర్వాహకులు బయట రాష్ట్రాల నుంచి తక్కువ మంది పని వారితో కరోనా నిబంధనలను పాటిస్తూ, అలాంటి విపత్కర సమయంలోనూ ఒక రోజు కూడా పని ఆగిపోకుండా ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేశారు. ఒక పక్క నిర్మాణం జరుగుతున్నా.. మరో పక్క పేద ప్రజలకు క్యాన్సర్ వైద్య సేవలను తాత్కాలిక షెడ్ల ద్వారా అందించడం గమనార్హం.

అత్యాధునిక వైద్య పరికరాలతో, సరికొత్త హంగులతో, రోగులకు, రోగుల సహాయకులకు అన్ని రకాల వసతులతో కూడిన గదులతో సిద్ధమైన టాటా క్యాన్సర్ హాస్పిటల్ (ఎస్‌విఐసిసిఏఆర్)ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి 2022, మే ఆరో తేదిన ఘనంగా ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ ఆసుపత్రిలో ఆంకాలజీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి.

ప్రస్తుతం పూర్తి స్థాయిలో, అత్యాధునిక సౌకర్యాలతో 92 పడుకలు అందుబాటులో ఉన్నాయి. క్యాన్సర్ వ్యాధిలో విభాగాలైన మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, రేడియేషణ్ ఆంకాలజీ ద్వారా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. రేడియాలజీ ల్యాబోరేటరీ పలైటీవ్ కేర్‌తో పాటు రాయలసీమలోనే ఎక్కడ లేని విధంగా అత్యాధునిక, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన లినాక్ రేడియేషన్ మిషన్ ద్వారా ఖరీదైన ఎంఆర్ఐ, సిటి స్కాన్, మెమోగ్రఫీ పరీక్షలను అత్యంత తక్కువ, సాధారణ ఫీజులతో రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

క్యాన్సర్ నివారణకు సహకరించండి

ప్రస్తుత ఆధునిక యుగంలో, మారుతున్న జీవనప్రమాణాల వల్ల విజృంభిస్తున్న క్యాన్సర్ మహమ్మారిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరిద్దాం. క్యాన్సర్ లక్షణాలు గమనించి, ముందుగానే వైద్యం తీసుకుంటే పూర్తిస్తాయిలో క్యాన్సర్‌ను నయం చేయవచ్చు. టాటా హాస్పిటల్ ద్వారా క్యాన్సర్‌కు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులో ఉంచాము. క్యాన్సర్ బాధితులు ఆసుపత్రిని సందర్శించి, ఇక్కడ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి.

-డాక్టరు మేజరు శివకుమార్ హిరెమత్, మెడికల్ సూపరింటెండెంట్,
టాటా క్యాన్సర్ ఆసుపత్రి, తిరుపతి

ఉన్నతాశయానికి ప్రతిరూపం

'అమ్మ ఎకెఎస్' ఆస్పత్రి

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు ఆధునిక వైద్యం కోసం చెన్నై, బెంగుళూరు వంటి నగరాల వైపు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా వైద్య వృత్తిలో ఉన్నత చదువులు చదివి అనుభవం కలిగిన వైద్యులు ఎంతో ఉన్నతాశయంతో చిత్తూరు నగరంలో వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చారు. విశాలమైన స్థలంలో అమ్మ ఎకెఎస్ ఆసుపత్రిని నెలకొల్పి చిత్తూరు నగర వాసులతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. 24 గంటలు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండటంతో పాటు 24 గంటల ఎమర్జనీ నడుపుతూ ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నారు.

మారుతున్న నేటి సమాజంలో వైద్య వృత్తిలో శిక్షణ పొందిన వైద్యులు సంపాదన కోసం అమెరిక ఇతర దేశాల వైపు పరుగులు తీస్తున్న నేపథ్యంలో మన ఊరు... మన జనం... మన ప్రాంతం అనే మమకారంతో డాక్టర్ కళ్యాణ్‌బాబు, డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ జయశ్రీల ఉన్నతమైన ఆశయ ప్రతిరూపమే అమ్మ ఎకెఎస్ హాస్పెటల్ ఏర్పాటు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నారు యువ వైద్యులు.

అమ్మ ఎకెఎస్ ప్రత్యేకతలు

అమ్మఎకెఎస్ 50 పడకల అసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారు. ఐసియు, వెంటిలేటర్స్, డయాలసిస్, ఎమర్జనీ సేవలు అందుబాటులో ఉన్నాయి. డాక్టర్ కళ్యాణ్ న్యూరోసర్జన్ పక్షవాతం,తల తిరుగుట, తలనొప్పి, మెడ, నడుమునొప్పి నిపుణులు, డాక్టర్ అశోక్ కుమార్ పర్మనాలజిస్ దగ్గు, నెమ్ము, ఆయాసం, షుగర్, బిపి నిపుణులు. డాక్టర్ జయశ్రీ గైనకాలజిస్ట్ ప్రసూతి అన్ని రకాల స్త్రీల కు వచ్చే సమస్యలపై నిపుణులు. అమ్మ ఎకెఎస్ అసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారు.

ఓటు నీవే ధీటువు

అంబటి నారాయణ, నిర్మల, 9849326801

ఓటు...నీ వెంత నీటు!!??..
నీ మదిలో ఇవ్వవా చోటు!!
రాజకీయానికి నీవే వేటు...
ఏ నాయ కుడైనా రావాల్సిందే
నీ చెంతకు...

ఎన్ని జెండాలు మారినా
నీ ఎజెండా ఒక్కటే...
రాజరికానికి సష్టి స్థితి
లయకారుడివి నీవే...

ప్రజల చేతిలో చైతన్య దీపికవు..
నాయకుల జీవితానికి నిజమైన
ఊపిరివి...
ప్రియమైన వారికి ప్రాణానివి..
ఎందరిని పరుగులు తీయిస్తావో??...
ఎందరిని ఉరికించి ఊరడిస్తావో??...
చివరికి ఊరవతలికి నెట్టేస్తావో??...

ఓటు నీవే ధీటువు ప్రపంచమే నీ చుట్టూ
ఎందరు నాయకులు పుట్టు కొచ్చినా
చేయి చాచి అర్థించాల్సిందే!!...

ప్రపంచాన్ని నడిపించే నోటు...
ఓటుకు సలాం చేయాల్సిందే!!...
నీలో ఓ రకమైన ఆకర్షణ ఉంది
అదే నాయకుల గుండెల్లో
కలవరం పుట్టిస్తుంది...

ఓటు నీవెంత గట్టిదానవో!!??
ఎంతటి వ్యక్తయినా నీవంటే అదురే..!.
ప్రతి నాయకుడి మనసులో బెదురే..!
ఐదేళ్లకు...ఒక సారే కదా...నీ నీటూ...
కాని ఓటు నోటుకు నాటుకు
లొంగొద్దు!!

నీ దెబ్బకు... కొమ్ములు తిరిగిన
నాయకుడైనా కుప్పకూలి పోవాల్సిందే..
అయినా ఓటు నీకో నమస్కారం!!...
ప్రజల చేతిలో ఆయుధమైనందుకు
అందుకే రాజకీయ యుద్ధానికి
వెనుకంజ వేయొద్దు!!..

రాజ్యాంగానికే వెలుగువు...
అందుకే నిన్ను కొలుస్తారు...
అనుక్షణం తలుస్తారు...
వచ్చే నేతలు ఎవరో!!??
పోయే నేతలు ఎవరో!!??
అంతా నీచేతుల్లోనే ఉంది..

ఎవరైనా నీ గొప్పతనం
తెలుసు కోవాల్చిందే!!...
నోటు మత్తులో పడిపోవద్దు !!...
తరతరాలు నీ విలువను కాపాడుకో!!...

ఇది సందేశం కాదు...
ఆదేశం అసలే కాదు...
ప్రతి పౌరుడి జీవితం
నీ చేతిలోనే ఉంది..
ప్రతినాయకుని ప్రాణం
నీ చుట్టే తిరుగుతుంది...

అందుకే నేస్తమై
ప్రజల్లో సమస్తం కావాలి...
కుళ్లు రాజకీయానికి స్వస్తి
చెప్పాలంటే...
కుతంత్ర నాయకులను
కూల్చాలంటే నీవు కళ్ళు తెరువాలి...

దుష్ట దుర్మార్గుల వలలో
చిక్కకుండా ధీటైన సమాధానం
చెప్పాలి..!!

"జాతీయ ఓటర్ల దినోత్సవ
సందర్భంగా.. ఈ కవిత "





కరువు ప్రాంతాల కల్పతరువులు... చిరుధాన్యాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

నేటి ఆధునిక జీవనంలో ప్రజల జీవనశైలి, ఆహార అలవాట్లలో విపరీతమైన మార్పులొచ్చాయి. సంప్రదాయ ఆహారపు అలవాట్లు మరుగున పడుతున్నాయి. ఆధునికత పేరుతో అధిక తీపి, ఉప్పు, మసాలాలు నూనెతో తయారుచేసిన ఆహారపదార్థాలు సర్వ సాధారణమై పోతున్నాయి. ఫలితంగా స్థూలకాయం, మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బులు, కేన్సర్, మానసిక రుగ్మతలు పెరిగిపోతున్నాయి. ఈ వ్యాధుల బారి నుండి తప్పించుకోవడానికి డాక్టర్లు, నిపుణులు. శరీరానికి కేలరీలు పెంచే ఆహారపదార్థాలు తగ్గించి పీచు, ఖనిజలవణాలు, మాంసకృత్తులు అధికంగా కలిగి కొవ్వు పదార్థాలు తక్కువ ఉన్న చిరుధాన్యాలను ఆహారంగా ప్రోత్సహిస్తున్నారు. నేడు వ్యవసాయంలో మార్కెట్ అవసరాలకు (డిమాండుకు) అనుగుణంగా పంటసాగు సరళి మారిపోతున్నాయి. సంప్రదాయంగా, వర్షాధార ప్రాంతాలలో సాగుచేసే జొన్న, రాగి, సజ్జ, కొర్ర మొదలైన చిరుధాన్యాల సాగు మరుగున పడిపోతున్నది. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పులు ప్రజల్లో ప్రబలుతున్న జీవనశైలి వ్యాధులను సమర్ధవంతంగా ఎదుర్కొనుటకు చిరుధాన్యాల సాగు ఆశాజనకంగాను, అత్యవసరంగాను కన్పిస్తున్నది. **కరువు ప్రాంతాల కల్ప తరువులు - చిరుధాన్యాలు :** చిరుధాన్యాల పంటలు లోతైన వేరు వ్యవస్థ కలిగి ఉండి, బెట్ట పరిస్థితులను బాగా తట్టుకొంటాయి. ఈ పంటల సాగుకు వరి, చెఱకు వంటి పంటల సాగుకు అవసరమయ్యే నీటిలో కేవలం 25-30 శాతం నీరు మాత్రం సరిపోతుంది. ఈ పంటల సాగుకు 250-400 మి.లీ. వర్షపాతం సరిపోతుంది. ఇది వేరుశనగ పంటకు అవసరమయ్యే 450-500 మీ.లీ. కంటే తక్కువే. వర్షాదార ప్రాంతాలలో కరువు, బెట్ట పరిస్థితులలో వేరుశెనగ వంటి పంటలు ఎండిపోయినా ఈ పంటలు బెట్ట పరిస్థితులను చాలావరకు తట్టుకొని, తిరిగి వర్షాలు పడినప్పుడు పుంజుకొని రైతుకు కొంత వరకు అదాయానిచ్చి ఆదుకొంటాయి. ఈ స్థితిలో రైతుకు ఆహార ధాన్యమే కాకుండా, పశువులకు మేతను కూడా ఈ పంటలు సమకూరుస్తాయి. అందుకే చిరుధాన్యాలను కరువు ప్రాంతాలకు కల్ప తరువులుగా చెప్పుకోవచ్చును. మొక్కజొన్న వంటి ఆరుతడి పైర్లు సాగు చేసే డెల్టా ప్రాంతాలలో కూడా చిరుధాన్య పంటలను లాభసాటిగా సాగు చేయవచ్చును.

తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు : చిరుధాన్యాల పంటలు అతి తక్కువ వర్షం లేక నీటి అవసరంతో, సమస్యాత్మక భూమిల్లో సులభంగా సాగు చేయవచ్చును. ఈ పంటల సాగుకు పెద్దగా రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం అవసరముండదు. గ్రామస్థాయిలో అందుబాటులో ఉన్న సేంద్రియ ఎరువులతో ఈ పంటలను రైతులు సాగుచేసుకోవచ్చును.

కరువు వంటి బెట్ట పరిస్థితులలో కూడా రైతుకు కొంతవరకు పంటనిస్తాయి. పంట బాగా పండినపుడు కూడా, ఈ పంటల ధాన్యాన్ని ఇతర పంటల కంటే ఎక్కువ కాలం నిల్వ చేసుకోవచ్చును. కాబట్టి ధరలేనప్పుడు ధాన్యాన్ని కొంతకాలం నిలువ వుంచి ధర వచ్చినపుడు అమ్ముకునే సౌలభ్యం ఈ పంటలకుంది.

పోషక భాండాగారాలు - చిరుధాన్యాలు : చిరుధాన్యాలలో ప్రజా ఆరోగ్యానికి అవసరమైన పోషకాలన్నీ సమతుల్యంగా కలిగి ఉంటాయి. నిదానంగా జీర్ణమయ్యే పిండి పదార్థములు, పీచుపదార్థము, మాంసకృత్తులు, ఖనిజ లక్షణాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, పైటోకెమికల్స్ చిరుధాన్యాలలో మెండుగా ఉంటాయి. మానవుని సంపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాల కంటే చౌకైన ఆహార పదార్థాలు లేవనే చెప్పాలి.

జీవనశైలి వ్యాధులకు దివ్యఔషధం - చిరుదాన్యాలు

మదుమేహం, స్థూలకాయం, కేన్సర్, గుండెజబ్బులు వంటి జీవనశైలి వ్యాధులతో బాధపడేవారికి, చిరుధాన్యాల ఆహారం దివ్యఔషధంగా పనిచేస్తుంది. నెమ్మదిగా జీర్ణమయ్యే పిండి పదార్థాల వల్ల మధుమేహం, స్థూలకాయం ఉన్నవారికి ఈ ఆహారం ఎంతో ఉపయోగకరం. ఎక్కువ పీచు పదార్థాలుండడంతో మలబద్దకం, పేగుల కేన్సర్ వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ ఆహారం చాలా మంచిది. చిరుధాన్యాలలో మెగ్నీషియం ఇతర ఖనిజ లవణాలు అధికంగా ఉండడం వలన రక్తపోటు, గుండెజబ్బులు కేన్సర్‌లతో బాధపడే వారికి ఈ ఆహారం ఉపశమనాన్ని ఇస్తుంది. చిరుధాన్యాలలో అధికంగా ఉండే 'బి' విటమిను, పైటోకెమికల్స్ శరీరంలో కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడమేకాకుండా, కేన్సర్ నిరోధకంగా పనిచేస్తాయి.

వాతావరణ మార్పులను తట్టుకొని, ప్రజానీకానికి ఆహార, ఆరోగ్య భద్రతనిచ్చే చిరుధాన్యాల ప్రాముఖ్యతను నేడు అంతర్జాతీయ సమాజం గుర్తించింది. వీటి ప్రాముఖ్యతను రైతులు, వినియోగదారులు, ప్రభుత్వ విధానకర్తలలో అవగాహన కల్పించడానికి భారత దేశ సూచన మేరకు 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి "అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా" ప్రకటించింది. కాబట్టి చిరుధాన్యాల సాగుకు, వినియోగానికి అందరూ తమ వంతు పాత్రను పోషించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

- మెరుగు భాస్కరయ్య, ఎడిఎ
వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం-తిరుపతి
సెల్: 9701590192

నేటినుంచి 'అమ్మా భగవాన్' పునర్దర్శనం

ప్రజాశక్తి - వరదయ్యపాళెం

వరదయ్య పాలెం మండలంలోని ఏకం ఆశ్రమంలో ఎనిమిది సంవత్సరాల తరువాత తన సేవకులకు 'శ్రీ అమ్మా భగవాన్' పునర్దర్శనం కలిగించనున్నట్లు లోకేష్ దాసాజీ, ఉమాపతి దాసాజీలు తెలిపారు. జనవరి 26వ తేదీన దర్శనం కలిగించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఒక్కోరోజు పరిమితిలో రాష్ట్రాల వారీగా సేవకులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఒక్కోరోజు దాదాపు 15వేల నుంచి 25వేలమంది సేవకులు దర్శించుకునేలా ఏర్పాటు చేశారు. సేవకుల సౌకర్యాలు, రక్షణ, భద్రత ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న అమ్మ భగవాన్ సేవకులకు మాత్రమే దర్శనాలు ఇస్తారని ఈ కార్యక్రమం తర్వాత స్థానిక, దేశ ,విదేశీ సేవకులు, భక్తులకు కూడా దర్శన భాగ్యం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా భక్తుల దర్శన ఏర్పాట్లు భారీ స్థాయిలో ఉంటుందని పేర్కొన్నారు.

భద్రత

సన్నని చిరు జిల్లులు
వణికించే గాలులు
చెట్టు మీద పిట్టలు
రెక్కల దుప్పట్లో దూరి
కీచు కీచు మాటలతో
తగువు లాడుకుంటున్నాయి

ఉన్నట్టుండి...
రెండు పిచ్చుకలు ఎగిరొచ్చి
కిటకీ తలుపు చెక్క మీద వాలాయి
ఏ మతపు గాలి ఎటు తోస్తుందో
ఏ గాలికి ఎప్పుడెలా కొట్టుకుంటానో
గుండె బద్దలై కిందెప్పుడు పడతానో
తెలీని బతుకు నాది
మరేదైనా భద్రత ఉన్న ఆధారం
చూసుకో రాదా
అంది తలుపు చెక్క

పిచ్చుకలు పిచ్చి చూపులు చూశాయి
మా మతం కానప్పుడు
ఇక్కడెందుకన్నాయి చెట్టు మీద పిట్టలు
పోట్లాడి కొట్లాడి మరీ తరిమాయి
వీచే గాలిలోనే
మ(ద)త పొగురు ఉన్నప్పుడు
ఏ బతుక్కైనా గ్యారెంటీ ఎక్కడుంది
లౌకికత్వం ఉరితీతకు గురైనప్పుడు
ఏ ఆధారం ఎక్కడ దొరుకుతుంది
సరే సరే ఐక్యత లేని లోకంలో
ఎవరి సమస్య వారిదేగా అంటూ
పిచ్చుకలు ఎగిరి వెళ్ళి పోయాయి

తలుపు చెక్క ఒక్కసారి ఉలికి పడింది
ఇప్పుడు లోకమంతా నా లాగే
ఊగిసలాటలో కొట్టుకుంటున్నట్టుంది
నిజం గుర్తించక నిటారుతనం
కోల్పోయినట్టుంది
నేనే మెరుగు
కిటికీ కమ్ము ఊతంగానైనా
నిటారుగా నిలబడినా
అనుకుంటూనే గాలికి కొట్టుకులాడ
సాగింది

రాజ్యాంగ దినోత్సవమే 'గణతంత్రం'

ప్రజాశక్తి-తిరుపతి సిటీ

భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి ఏడాదీ జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవాన్ని జరుపుతారు. 1950, జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగ దేశ పరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949, నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందింది. భారతదేశం గణతంత్రంగా ఆవిర్భవించేందుకు కాస్త సమయం పట్టింది. 1950, జనవరి 26న దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించారు. జనవరి 26నే ఇందుకు ఎంచుకోవడానికి చారిత్రకమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణస్వరాజ్‌ని ఆ రోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజునే చేయాలని నిర్ణయించారు. అప్పటి నుంచి దీన్ని అమల్లోకి తీసుకొచ్చారు. భారతదేశానికి సంబంధించిన మూడు జాతీయ సెలవుల్లో ఇది కూడా ఒకటి.

1950, జనవరి 26న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిన రాజనీతివేత్తలు, రాజకీయ నేతలు, వివిధ రంగాల నుంచి నామినేట్ చేసిన నిపుణులు కలిసి భారత రాజ్యాంగాన్ని చర్చలు, నిర్ణయాలు ద్వారా రాశారు. 1946 నుంచి 1949 వరకు ఈ బృందం భారత పార్లమెంట్ హాలులో సమావేశమై చర్చలు జరిపారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ రోజును స్వాతంత్ర్య దినోత్సవంగా వ్యవహరించారు. అయితే దేశ స్వాతంత్ర్య దినం బ్రిటీషర్లు స్వయంగా నిర్ణయించడంతో నెహ్రు తదితర జాతీయోద్యమనేతలు జనవరి 26ను దేశ గణతంత్ర దినోత్సవంగా చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ప్రభుత్వం, ప్రజలు ఘనంగా నిర్వహిస్తారు. రాష్ట్రపతి దేశరాజధాని న్యూఢిల్లీలో జెండా ఎగరవేసి ప్రసంగిస్తారు. విశాలమైన గ్రౌండ్‌లో దేశంలోని ఎన్నెన్నో రాష్ట్రాలను, ప్రభుత్వ శాఖలను ప్రతిబించేందుకు వీలుగా వివిధ రాష్ట్రాల చిహ్నాలతో పెరేడ్ చేయిస్తారు. 2015 గణతంత్ర దినోత్సవంలో ముఖ్యఅతిథిగా అమెరికా అధ్యక్షులు బరాక్ ఒబామా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో అమెరికా అధ్యక్షులు పాల్గొనడం అదేతొలిసారి.

వేడుకల్లో కొత్త అంశాలు

2015 నుంచి గణతంత్ర వేడుకల్లో కొత్త అంశాలను చేర్చారు. 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ రాష్ట్ర శకటం తొలిసారిగా గణతంత్ర వేడుకల్లో పాలుపంచుకుంది. సైనిక, వాయు, నౌకా దళాలకు చెందిన పూర్తిస్థాయి మహిళా దళాలు రాజ్‌పథ్‌లో కవాతు చేశాయి. తీర ప్రాంత రక్షణ, జలాంతర్గాములను పేల్చివేసే శక్తిగల పీ-81, అడ్వాన్స్‌డ్ ఎయిర్ ఫైటర్ ఎబైజీ-29కే యుద్ధ విమానాలు పెరేడ్‌లో పాల్గొన్నాయి. నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాల్లో క్రియాశీలంగా వ్యవహరిస్తున్న సిఆర్‌పిఎఫ్ కమాండో దళమైన కోబ్రా బెటాలియన్ కవాతులో తొలిసారిగా పాల్గొంది.



భారత రాజ్యాంగ ప్రవేశిక

భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని
సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర
రాజ్యముగ నిర్మించుకోవడానికి పౌరులందరికి
సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని
ఆలోచన, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను
అంతస్తు (హోదా) లోను, అవకాశములోను సమానత్వమును
చేకూర్చుటకు మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను మరియు
అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని
పెంపొందించుటకు సత్యనిష్ఠాపూర్వకముగ తీర్మానించుకొని
26 నవంబరు 1949న
మన రాజ్యాంగపరిషత్తులో పరిగ్రహించి
శాసనంగా రూపొందించుకొన్న
ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము.

అందరికి అందుబాటులో సుభోదయ హాస్పిటల్

ప్రజాశక్తి-తిరుపతి సిటీ

తిరుపతి ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అతి తక్కువ ధరకు సుభోదయ హాస్పిటల్ అందుబాటులో ఉంచిందని ఆ ఆసుపత్రి అధినేత డాక్టరు పి.దామోదరం తెలిపారు. స్థానిక తిరుచానూరు రోడ్డులోని లక్ష్మీపురం సర్కిల్ సమీపంలో కెనెడా నగర్‌లో ఏర్పాటు చేసిన ఆసుపత్రి వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ తిరుపతిలోని సుభోదయ రుమటాలజీ సెంటర్‌లో సహాయక, స్నేహపూర్వక సిబ్బంది ఉన్నారు. రోగులకు సహాయం చేయడానికి సరికొత్త వైద్య పరిజ్ఞానం ఉంది. స్పెషలిస్ట్ ఈ రంగంలో నైపుణ్యం కోసం యంగ్ ఇన్వెస్టిగేటర్ అవార్డ్ 2011, బెస్ట్ పేపర్ అవార్డ్ 2011, గ్రాంట్ ఫర్ రీసెర్చ్ 2009 వంటి అవార్డులను కూడా గెలుచుకున్నారు. కోవిడ్-19 ముందు జాగ్రత్త చర్యలతో సహా అవసరమైన అన్ని భద్రతా ప్రోటోకాల్‌లకు క్లినిక్ కట్టుబడి ఉంటుందన్నారు. డాక్టర్ల బృందం ప్రపంచ స్థాయి సంరక్షణ, మార్గదర్శకత్వాన్ని అందిస్తారు, ఎల్లప్పుడూ వారి రోగులకు మొదటి స్థానం ఇస్తారు. రుమటాలజీ, రుమాటిజం ట్రీట్‌మెంట్, సోనోగ్రఫీ మొదలైన సేవలు ఇక్కడ అందించబడుతున్నాయి, సమీప భవిష్యత్తులో సుభోదయ రుమటాలజీ సెంటర్‌ను సందర్శించాలని ప్లాన్ చేస్తున్నట్లయితే, వేచి ఉండే సమయాన్ని నివారించడానికి ముందుగానే అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవడం మంచిది. పని గంటలు 00:00 - 23:59. క్యాష్, క్యాష్ ఆన్ డెలివరీ, కార్డ్ ఆన్ డెలివరీ, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్, వీసా కార్డ్, మాస్టర్ కార్డ్, వంటి బహుళ చెల్లింపు విధానాల ద్వారా క్లినిక్ చెల్లింపులను స్వీకరిస్తుండడంతో ఇది సులభంగా, సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. పెరుగుతున్న జనాభాతో, ఆరోగ్య సంరక్షణ డిమాండ్లు కూడా పెరుగుతున్నాయి. అభివద్ధి చెందుతున్నాయి. చిన్న, పెద్ద ఆరోగ్య సమస్యలకు అత్యున్నత స్థాయి సంరక్షణను అందిస్తూ, ఆసుపత్రులు ఎండ్-టు-ఎండ్ క్లినికల్, సర్జికల్, డయాగ్నస్టిక్ సేవలను అందించడం ద్వారా రోగులకు సురక్షితమైన స్థలాన్ని సష్టిస్తాయి. ఆసుపత్రులు అందరికీ ఆరోగ్య సంరక్షణను అందుబాటులో ఉంచుతున్నాయి. తిరుపతిలోని తిరుచానూర్ రోడ్‌లోని సుభోదయ రుమటాలజీ సెంటర్ నిపుణులైన వైద్య సంరక్షణను అందించడానికి కట్టుబడి ఉన్నటువంటి నమ్మకమైన ఆసుపత్రి. రోగులకు ఎలాంటి ఇన్ఫెక్షన్ సోకకుండా ఉండేందుకు ఉన్నత స్థాయి పరిశుభ్రతను నిర్వహిస్తున్నాం. ఆసుపత్రులో అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఆసుపత్రులో రోగులను ఎప్పుడైనా సంప్రదించవచ్చన్నారు. వివరాలకు 7702322499 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు

- రుమటాయిడ ఆర్థరైటిస్.
- లూపస్ (ఎస్ఎల్ఇ).
- స్ట్రోగ్రెన్స్ సిండ్రోమ్.
- యాన్కైలోసింగ్ స్పాండిలైటిస్.
- స్క్లెరోడర్మా
- ఇన్ఫెక్షియస్ ఆర్థరైటిస్.
- సోరియాటిక్ ఆర్థరైటిస్.
- ఆస్టియో ఆర్థరైటిస్, సిపిపిడి.
- ఆస్టియోపోరోసిస్, ఆస్టియోమలేసియా, రికెట్స్.
- పైబ్రోమయాల్జియా మయోసోటిస్.
- వాస్కులైటిస్.
- రీయాక్టివ్ ఆర్థరైటిస్.
- జువనైల్ ఆర్థరైటిస్.
- గౌటి ఆర్థరైటిస్ వంటి వ్యాధులకు చికిత్స అందించబడును.

తెలుగు తొలి దినపత్రిక ఆంధ్రపత్రిక

తెలుగులో పూర్తిస్థాయి దినపత్రిక ఆంధ్రపత్రికను స్థాపించి, నిర్వహించిన కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు చిరకాలం స్మరించుకోదగిన మహనీయుడు.

అంతకుముందు అనేకమంది కొద్దికాలంపాటు చిన్నా పెద్దా పత్రికలు నెలకొల్పి నడిపించి వుండవచ్చు. అవి అంతగా పత్రికా వ్యవస్థలో రాణించలేకపోయాయి. నాగేశ్వరరావు గారు 1908 ఆగస్టు 8వ తేదీన ఆంధ్రపత్రికను తెలుగు వారపత్రికగా స్థాపించారు. ఆయన స్వదేశీ పరిశ్రమలను స్థాపించాలన్న వాంఛతో కలకత్తా, బొంబాయివంటి నగరాలను సందర్శించి చివరికి బొంబాయిలో అమృతాంజనం పరిశ్రమను నెలకొల్పారు. తెలుగువారిలో స్వాతంత్ర్య కాంక్షను పెంపొందించాలనే లక్ష్యంతో ఆంధ్రపత్రికను స్థాపించారు. ఆంధ్రపత్రికను 1914 ఏప్రిల్ 1వ తేదీన మద్రాసుకు తరలించి, దానిని దినపత్రికగా వెలువరించారు.

రాజద్రోహం నేరం కింద మూడు సంవత్సరాలపాటు కఠిన కారాగార శిక్ష అనుభవించిన గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారితో మాట్లాడేందుకే కొందరు భయపడే ఆ రోజుల్లో ఆయన్ను 'ఆంధ్రపత్రిక' దినపత్రికకు మొదటి సంపాదకుడిగా నియమించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ యజమాని రామనాథ్ గోయెంకా మద్రాస్‌లో 1938లో తెలుగు దినపత్రికగా 'ఆంధ్రప్రభ'ను స్థాపించేవరకూ తెలుగువారికి ఆంధ్రపత్రిక ఏకైక దినపత్రికగా వెలుగొందింది.

ఆంధ్రపత్రిక ద్వారా తెలుగు ప్రజలను రాజకీయంగానూ, సాంఘికంగానూ చైతన్య పరిచారు. అంతేకాదు. 'భారతి' అనే సాహిత్య పత్రికను కూడా నెలకొల్పి సాహిత్య, సాంస్కృతిక, కళారంగాలను ప్రోత్సహించారు. తన పత్రిక ద్వారా అనేక మంది పాత్రికేయులను, రచయితలను పెంపొందించడానికి సహాయపడ్డారు.

దినపత్రికను నిర్వహించడం ఆ రోజుల్లో ఎంతగానో నష్టదాయకమై నప్పటికీ నాగేశ్వరరావుగారు వెనుకాడకుండా ఆంధ్రపత్రికను కొనసాగించారు.

తెలుగు ప్రజలకు దినపత్రికను తొలిసారిగా అందించి మహత్తర సేవచేసిన కాశీనాధుని నాగేశ్వరరావుగారు అత్యంత పూజనీయుడనీ, ఆయన ఫొటోను ప్రజాశక్తి కార్యాలయంలో వుంచడం సముచితమని సుందరయ్యగారు సలహా ఇచ్చారంటే ఆయన కృషి పట్ల ఎంతగా గౌరవాభిమానాలున్నాయో గ్రహించవచ్చు. నాగేశ్వరరావుగారు కృష్ణా, ఉభయ గోదావరుల సంయుక్త నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర శాసనసభకు పెద్ద మెజారిటీతో ఎన్నికయ్యారు. విజయవాడలోని ఆయనకు చెందిన దుర్గాభవనం కాంగ్రెస్ కార్యకలాపాలకు నిలయంగా ఉండేది. ◆

'ఆర్థో'..అశ్రద్ధ చేయొద్దు : డాక్టరు పూర్ణచంద్రరావు

ప్రజాశక్తి-తిరుపతి సిటి



ఆర్థో సమస్యలపై అశ్రద్ధ చేయవద్దని, సమస్య వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రముఖ కీళ్లు, ఎముకల వ్యాధి నిపుణులు డాక్టరు ఎన్.పూర్ణచంద్రరావు తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని డాక్టరు ఎన్.పూర్ణచంద్రరావు ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఇప్పటి వరకు తనను కలిసిన వృద్ధులలో కీళ్ల నొప్పులు అధికంగా ఉన్నాయన్నారు. వంద సంవత్సరాలు పని చేయడానికి డిజైన్ చేసిన కీళ్లు ప్రస్తుతం 50 సంవత్సరాలుకే అరిగిపోతున్నాయన్నారు. వయసుతో పాటు మార్పులు రావడం సహజమైనప్పటికి కీళ్లు ఊహించినదాని కంటే ఎక్కవగానే పాడవుతున్నాయన్నారు. ఒక్కప్పుడు బాగా వృధ్యాప్యం వచ్చాక కీళ్ల అరుగుదల వల్ల నడవలేక, కాళ్ల నొప్పులతో బాధపడేవారని దీనికి పెద్దగా చికిత్సలు కూడా చేయించుకునే వారు కాదని పేర్కొన్నారు. ఆస్టియో అర్థరైటిస్ వృద్దులకే పరిమితం కాదని కీళ్ల ఆరోగ్యం క్షిణతపైనే ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని అన్నారు. దేశంలో ప్రతి ముగ్గురులోనూ ఒకరు అర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. అస్టియా అర్థరైటిస్ రావడానికి ప్రధానంగా మారిపోయిన జీవనశైలే కారణమన్నారు. ఉదయాన్నే లేచిన దగ్గర నుంచి ఉరుకులు, పరుగులతో జీవనం సాగించడం, అధిక బరువు సమస్య ఒబిసిటి(స్తూలకాయం) వంటి సమస్యలు చుట్టుముట్టడం జరుగుతాయన్నారు. దీనికి తోడు కీళ్లు మోయలేనంతగా బరువు పెరగడం మరో కారణమని పేర్కొన్నారు. గతంలో కీళ్లకు గాయాలై ఉంటే తర్వాత దశలో ఈ వ్యాధి వచ్చే అవకాశం మెండుగా ఉన్నాయన్నారు. ఆటలు శారీర ఆరోగ్యానికి అవసరమైనా ఒక స్థాయికి మించి ఆడడం వల్ల కీళ్లు అరిగిపోతాయన్నారు. ఆటగాళ్లకు నొప్పి ఎక్కువయ్యాక ఆటలను ఆపేస్తారని తర్వాత బరువు పెరిగిపోతున్నారు. నొప్పి తీవ్రరూపం దాల్చగానే వైద్యులను సంప్రదించాలన్నారు.

ఆస్టియో అర్థరైటిస్ సమస్య పురుషుల్లో కంటే స్త్రీలలో ఎక్కవుగా వస్తుందన్నారు. తుంటి కంటే మోకాళ్లకు ఆస్టియో అర్థరైటిస్ సమస్యలు ఎక్కువుగా ఉంటుందన్నారు. అర్థరైటీస్ సమస్య ఎక్కువుగా వృద్ధాప్యంలో వస్తుందని చాలా మంది భావిస్తున్నారని, ప్రస్తుత పరిస్థితిల్లో 45 నుంచి 55 ఏళ్ల వయస్సు ఉన్న వారిలో ఎక్కువగా ఈ సమస్య కనబడుతుందన్నారు. మరి కొందరు శరీరానికి ఏ మాత్రం శ్రమకలగకుండా జీవనశైలితో, అధిక బరువు సమస్య ద్వారా కీళ్ల నొప్పులకు దారి తీస్తుందన్నారు. తగు జాగ్రత్తలు తీసుకొంటే సమస్యను కొంత వరకు నివారించవచ్చున్నారు. క్యాలుష్యం తగ్గడం ద్వారా ఎముకల పటిష్టత కోల్పోతాయన్నారు. దీంతో గాయాలై త్వరగా మానకపోవడం, ఇతరత్రా సమస్యలు వస్తాయన్నారు.. ఇలాంటి వారికి స్పైన్స్ సర్జరీ ద్వారా ఎముకల్లో పటిష్టతను పెంచేందుకు సిమెంట్‌ను పంపుతామన్నారు.. తమ ఆస్పత్రిలో జాయింట్ రీప్లేస్‌మెంట్ ఆధునిక పద్దతుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో అమర్చతామన్నారు. తప్పనిసరి పరిస్థితిలో పేషెంట్‌లోని వ్యాధి తీవ్రతను బట్టి మాత్రమే తమ హాస్పటల్‌లో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చికిత్సలు అందిస్తున్నామన్నారు. వివరాలకు 8886686999, 8886685999 ఫోను నెంబర్లును సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు...

- ఫ్రాక్చర్ క్లినిక్ (ఆర్థోపెటిక్ ట్రామెలాజి).
- విరిగిన ఎముకలకు సి-ఆర్మం సహాయంతో శస్త్ర చికిత్సలు.
- అతకని ఎముకలకు రష్యన్, ఇటలీ పద్ధతి ద్వారా శస్త్రచికిత్సలు.
- విరిగిన ఎముకలకు ఆపరేషన్ లేకండా సరికొత్త కాస్టింగ్ మెటీరియల్, ఫంక్షనల్ బేసిస్ ద్వారా చికిత్సలు.
- కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు(టోటల్ జాయింట్ రీప్లేస్‌మెంట్)
- అరిగిన కీళ్లకు స్టేట్‌ఆఫ్‌ద ఆర్ట్ టెక్నాలజీ ద్వారా మోకాలు, తుంటి, భుజముల కీళ్ల మార్పిడితో శస్త్ర చికిత్సలు.
- యుక్తవయసులో అరిగిన కీళ్లకు బిహెచ్‌ఆర్ శస్త్ర చికిత్స.

వెన్నుముక శస్త్ర చికిత్సలు

- సయాటికా, డిస్క్ ప్రొలాప్స్‌లకు ఆపరేషన్ లేకుండా(ఫిజికల్ అండ్ ఎక్సర్‌సైజ్ థెరఫీ), ఆపరేషన్ ద్వారా చికిత్స.

ఆర్థోస్కోపి

- కెమెరా సహాయంతో కీళ్ల సమస్యలను తెలుసుకొని శస్త్ర చికిత్సలు.

పిడియోట్రిక్ అర్థోఫెడిక్స్

- చిన్న పిల్లల్లో అంగవైకల్యమునకు (వంకర కాళ్ల పోలియో సిరిబ్రల్ పాలసి) శస్త్ర చికిత్స.
- లింబ్‌లెంగ్‌థినింగ్ సర్జరీలు.
- హ్యాండ్ సర్జరీ.
- ఎక్స్‌రే(హైఫ్రీక్వెన్సీ 300ఎంఎ) సౌకర్యం.
- ఫిజియోథెరపి సౌకర్యం.
- క్లినికల్ ల్యాబ్ సౌకర్యం.
- ఫార్మసి, 24 గంటలు యాక్సిడెంట్ వంటి అత్యవసర కేసులను చూడబడును.
- అంబులెన్స్ సౌకర్యం కలదు.

నేత్రాలూ... జరా భద్రం

ప్రజాశక్తి-తిరుపతి సిటి



నయనాలు(నేత్రాలు) ప్రతి జీవికి చాలా ముఖ్యం. ప్రపంచాన్ని చూడాలంటే కళ్లే అవసరం. వీటిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది. కళ్ల సమస్యలపై అశ్రద్ద చేయకుండా సరైన సమయంలో వైద్యులను సంప్రదించాలని ప్రముఖ కళ్లవ్యాధి నిపుణులు డాక్టరు వి.రాజ్ యశ్వంత్ తెలిపారు. 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ కన్ను కాంతిని గుర్తించి నేత్ర నరాల ద్వారా మెదడుకు సమాచారాన్ని అందించే అవయవం. ఇవి మాన్యువల్లో ముఖ్యమైన జ్ఞానేంద్రియం. బాహ్య రూపాల్ని రంగులతో సహా ఉన్నది ఉన్నట్టుగా మెదడుకి పంపుతాయి. వీటిని భద్రంగా కాపాడుకోవాలి. ప్రస్తుత తరుణంలో కళ్లకలక బాగా విజృంభిస్తోందని వెల్లడించారు. ఇది ఒక రకమైన కంటికి సంబంధించిన అంటు వ్యాధి. ఇది ఒకరి నుంచి మరొకరికి వెంటనే వ్యాపిస్తుంది.

వ్యాధి లక్షణాలు

వ్యాధిగ్రస్తుల కళ్లు ఎరుపెక్కి, నీరు కారుతూ ఉంటాయి. కంటి రెప్పలు ఉబ్బి ఉండవచ్చు. కళ్లలో మంట, నొప్పి, కొద్దిపాటి దురద ఉంటాయి. వెలుతురు చూడటం కష్టం. కళ్లలో పుసులు పడతాయి. ఈ లక్షణాలు ఒక కంటిలో ప్రారంభమై రెండో కంటికి వ్యాపించవచ్చు. నిద్ర తరువాత కళ్ల రెప్పలు అంటుకొని తెరవడం కష్టమౌతుంది. ఈ వ్యాధి త్వరగా వ్యాప్తి చెంది ఎఫిడెమిక్ రూపం దాలుస్తుంది. పొంగువ్యాధిలోనూ, సుఖవ్యాధులతోనూ బాధపడే గర్భవతులకు పుట్టిన బిడ్డలకు కూడా కండ్ల కలక సోకే అవకాశాలు ఉన్నాయి.

జాగ్రత్తలు

- కళ్లనుంచి కారే నీటిని, స్రావాన్ని శుభ్రమైన తడిబట్టతో శుభ్రపరచాలి.
- రోగి వాడే బట్టలు, పక్క బట్టలు, తువాళ్లు మొదలైన వాటికి కళ్ల రసి అంటి వాటిని ఇతరులు వాడితే వ్యాధి వారికి సోకుతుంది. కనుక రోగి బట్టలను ప్రతి రోజూ నీటితో ఉడికించి క్రిమిరహితం చేయాలి.
- రోగి కళ్లను శుభ్రపరిచిన దూదిలేక, బట్ట ముక్కలను వేరే పోగుచేసి కాల్చివేయడం మంచిది.

కళ్ల సమస్యలు వచ్చిన వెంటనే సొంత వైద్యం, ఇంటి వైద్యం చేసుకుని వాటిని ప్రమాదస్థితిలోకి తెచ్చుకోకుండా దగ్గరిలో ఉన్న వైద్యులను సంప్రదించి, వారి సలహాలు, సూచనలు మేరకు మందులు వాడి, కళ్లను పది కాలాల పాటు కాపాడుకోవాలి.

ప్రజాశక్తి స్వాగత గీతిక

"ప్రజాశక్తి" దినపత్రిక
నిజ కమ్యూనిజ వేదిక
శ్రామిక జన శ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ధన స్వామ్య వర్గమ్ములు
నినదించే దిన వార్తల
సరిదిద్దుచు జనావళికి
సత్యముచాటే గొంతుక
గణతంత్రము పేరు చెప్పి
గద్దెలెక్కి గద్దించే
అధినాధుల అవినీతిని
హడలగొట్టు అక్లేసిక
చెదరగొట్టు ఝుర్ఝూభ్రిక
వస్తున్నది వస్తున్నది
వాస్తవాన్ని తెస్తున్నది
ప్రఖ్యాపన మార్క్సీయము
వ్యాఖ్యానము చేస్తున్నది
నడుం కట్టి తుడుంకొట్టి
నవ మార్గం వేస్తున్నది
సుత్తిపట్టి కొడవలెత్తి
శభరావం చేస్తున్నది
జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాక మెత్తుకుంది

ఆరుద్ర

మూఢనమ్మకాలను నమ్మొద్దు

'గంటా'లో 'మూర్ఛ'కు మెరుగైన చికిత్స

ప్రజాశక్తి-తిరుపతి సిటి

గంటా న్యూరో హాస్పిటల్‌లో మూర్ఛవ్యాధి గ్రస్తులకు మెరుగైన చికిత్సనందిస్తున్నామని ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టరు గంటా రాజశేఖర్ తెలిపారు. రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని ప్రేమానంద హాస్పిటల్‌కు పక్కనున్న గంటా న్యూరో హాస్పిటల్‌లో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మూర్ఛవ్యాధి పట్ల మూఢ నమ్మకాలను నమ్మి అపోహలు పడవద్దన్నారు. వ్యాధి గ్రస్తులు వైద్యులను సంప్రదించి వారి సలహా మేరకు సరైన మందులను వాడితే ఎలాంటి ఇబ్బందులూ ఉండవన్నారు. తమ ఆసుపత్రిలో నరాల జబ్బులకు అత్యధునికమైన పరికరాలతో మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య సదుపాయాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తలనొప్పి, పక్షవాతము, మతిమరుపు, నరములు తిమురులు, మానసికవైకల్యం, నడము, మెడ, కండరాల నొప్పులు, మూర్ఛవ్యాధి, వణుకువ్యాధి, నరాల బలహీనత, కళ్లు తిరగడం, వింతప్రవర్తనలు, సంబంధించిన వారికి ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నామన్నారు. 2018 నుంచి తిరుపతిలో గంటా న్యూరో ఆసుపత్రిని ఏర్పాటు చేసి, 24 గంటలు అందుబాటులో ఉంటూ రోగులకు వైద్యం అందిస్తున్నారు. నగరంలో 24 గంటలు క్రిటికల్ కేర్ అండ్ బ్రెయిన్ స్ట్రోక్ సెంటర్‌ను తమ ఆసుపత్రి ద్వారా అందుబాటులో ఉంచామన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలతో, అందరికి అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని తక్కువ ఫీజులతో అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ స్థాయిల్లో సైతం క్రమంతప్పకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వైద్యం అందిస్తున్నామన్నారు. తిరుపతిలో కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ప్రప్రథమంగా వీడియో ఈసిజితో పెద్దలకు, పిల్లలకు, మూర్ఛవ్యాధి నిర్ధారణ, చికిత్స అందజేస్తున్నామని పేర్కొన్నారు. నరముల బలహీనత, తిముర్లు, మంటలకు సంబంధించిన వైద్య పరీక్షలు. నరములు, కండరాల పరీక్ష, కంటి నరం పరీక్ష, వినికిడి పరీక్ష, చిన్నపిల్లల ఎదుగుదల లోపం, బుద్ధిమాంధ్యం పిల్లలకు చికిత్స అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 6304862259 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

మా ప్రత్యేకతలు:-

- స్ట్రోక్ ఐసియు కలదు
- ఇఇజి (ఎలక్ట్రోఎన్‌ఫలోగ్రామ్) మూర్ఛ, మెదడు, నరముల జబ్బులకు, తలనొప్పి సంబంధిత మెదడు పరీక్షలు.
- ఎన్‌సిఎస్(నర్వ్ కండక్షన్ స్టడీస్)
- నరముల బలహీనత, నరములు తిమురులు మొదలగు జబ్బులు కనుగొను నరముల పరీక్షలు.



- ఎస్ఎస్ఇపి (సొమెటో,సెన్సరి ఎవోక్‌డ్ పొటెన్షియల్)
- వెన్నుపూస పరిక్షలు.
- బిఇఎఆర్(బ్రైన్ స్ట్రీమ్ అడిలోరి ఎవోక్‌డ్ రెస్పాన్స్)తల తిరుగుడు, చిన్నపిల్లకు నరముల పరిక్షలు.
- విఇపి(విజువల్ఎవోక్‌డ్ పొటెన్షియల్)
- కంటి చూపు నరముల పరీక్షలు.
- మొబైల్ ఎక్స్‌రే యూనిట్.
- ఫిజియోథెరఫి.
- 24గంటలు అత్యవసర కేసులు చూడ బడును.

'గాంధీ' పిలుపులు.. విద్యార్థుల్లో మేల్కొల్పు..!

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

స్వాతంత్ర్యోద్యమ కాలంలో మహాత్మాగాంధీ పిలుపులు జిల్లాలోని విద్యార్థుల్లో జాతీయోద్యమాన్ని మేల్కొల్పాయి. క్విట్ ఇండియా, మద్యనిషేధ ఉద్యమం, తిరుమలలో దళితుల పట్ల వివక్ష సంబంధించి పెద్దఎత్తున ఉద్యమాలు చెలరేగాయి. 'మీ చదువులు మాకొద్దు, మీ వస్త్రాలు మాకొద్దు' అంటూ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని పెద్దఎత్తున చేస్తూ చిన్న వయస్సులోనే ఉరకలెత్తే రక్తంతో స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో పాల్గొన్నారు. 1930, అక్టోబర్ 2న గాంధీ అరెస్టుకు నిరసగా గాంధీ ఫొటోతో జిల్లాలో విద్యార్థులు పెద్దఎత్తున ప్రదర్శనలు నిర్వహించారు. ఎం.దుర్వాసులునాయుడు, కె.మల్లిరెడ్డి, , పి.రామచంద్రారెడ్డి, పి.తిమ్మారెడ్డి, వజ్రవేలుశెట్టి, వెంకటేశయ్య తదితరులు శాసనోద్యమ కాలంలో చదువు మానేశారు. ఉద్యమాన్ని అణచేసేందుకు ప్రభుత్వం ఉద్యమాన్ని అణచడానికి ప్రయత్నించింది. లాఠీఛార్జీలు చేసింది. శ్రీకాళహస్తిలో సంపూర్ణ బంద్ పాటించారు.

ఉర్రూతలూగించిన 'బాపు' ప్రసంగం

విదేశీ వస్త్ర బహిష్కరణ ఉద్యమ ప్రచారంలో భాగంగా 1929, మే నెలలో గాంధీ చిత్తూరు జిల్లాలో పర్యటించారు. శ్రీకాళహస్తి, పుంగనూరు, మదనపల్లి ప్రాంతాల్లో పర్యటించి విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని, అంటరానితనాన్ని నిర్మూలించాలని పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి నది ఒడ్డున 1929, మే 14న గాంధీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 15న చిత్తూరులో థియోసాఫికల్ సొసైటీ ఏర్పాటు చేసిన సభలో గాంధీ మాట్లాడారు. ఖద్దరు నిధికి పెద్దఎత్తున ఈ సందర్భంగా జిల్లానుంచి విరాళాలు అందాయి. 1933, డిసెంబర్ 13న గాంధీ తిరుపతి సభలో ప్రసంగించారు. ఈ సభకు పదివేల మంది హాజరయ్యారు. దళితులను తిరుమల నడకదారిలో అనుమతించాలని అప్పట్లో గాంధీ డిమాండ్‌చేశారు. దేవస్థానం కమిటీ సభ్యులతో ఈ విషయమై చర్చించారు. అప్పటి దేవస్థాన కమిషనర్ సీతారామిరెడ్డి గాంధీకి హామీ ఇచ్చారు. దీనజన ఉద్యమానికి జిల్లా నుంచి 1424 రూపాయల విరాళం వసూలయ్యింది.